జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



రంగారెడ్డి | బుధవారం 24 సెప్టెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com





## 11 రాష్టాలు విపరీత అప్పులు

- 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులు
- 12 రాష్ట్రాల్లో రెవెన్యే లోటు
- మిగులు ఆదాయంలో యూపీ టాప్
- రెవెన్యూ మిగులు రాష్ట్రాల్లో తెలంగాణ..
- రెవెన్యూ లోటు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్

# సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం



- 'ప్రైవేటు'లో 90 శాతం సిజేరియన్లే.. ఇది సరికాదు
- తమ ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించబోదని
- గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలి
- యోగా నేర్పించే పరిస్థితి రావాలి
- "ఎప్పుడైనా సరే ఆపరేషన్.. ఆపరేషనే
- భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదు

**అమరావతి**

రాష్ట్రంలో 90 శాతం సిజేరియన్ ఆపరేషన్లు ప్రైవేటు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించబోదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని, యోగా నేర్పించే పరిస్థితి రావాలని.. దీనిపై ఇప్పట్నుంచే శ్రద్ధ పెట్టాలని, పిలిచి మాట్లాడాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సూచించారు. వైద్యారోగ్యశాఖపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి ఈమేరకు మాట్లాడారు. "ఎప్పుడైనా సరే ఆపరేషన్.. ఆపరేషనే. భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదు. సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం.. ఇది సరికాదు. ఇలాంటివి ఎలా నియంత్రించాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగితే.. అందులో 42 శాతం ప్రభుత్వాస్పత్రుల్లో జరుగుతున్నాయి" అన్నారు. "ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కావాలనేది మనందరి ఆకాంక్ష. వచ్చే ఏడాదికి రాష్ట్రంలో 5.37 కోట్ల మంది జనాభా ఉంటారు. 2047 నాటికి చైనా జనాభా వంద కోట్లే ఉంటుంది. అప్పటికి భారత్‌లో 162 కోట్లు అవుతుంది. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా క్రమంగా తగ్గుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ - మిగతా3లో




## జీఎస్టీ సంస్కరణలు.. వేడుకల తొలిరోజు 80వేల కార్ల విక్రయాలు

- ఆటో మొబైల్ రంగానికి భారీగా ఊతమిచ్చాయి.
- నవరాత్రి వేడుకల ప్రారంభంతో దేశంలోని అన్ని కార్ల షోరూమ్‌లు వినియోగదారులతో కళకళలాడుతున్నాయి
- వినియోగదారుల రద్దీ పెరగడంతో పలు కంపెనీలు సోమవారం రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిపాయి.
- కేంద్రం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చిన్న కార్లు, ఎస్‌యూవీలపై 28 నుంచి 18శాతానికి జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే.



## వైసీపీ హయాంలో రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు

గతంలో విద్యారంగంపై చర్చ సందర్భంగా వైసీపీ వాకౌట్ చేసిన పరిస్థితి

మండలిలో మంత్రి నారా లోకేష్


**అమరావతి**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయులు పెట్టి.. ఇప్పుడు ఏవిధంగా మాట్లాడతారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై మంగళవారం శాసన మండలిలో వైసీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టగా ఛైర్మన్ తిరస్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. బీఏసీలో ఈ అంశంపై - మిగతా3లో

## విలవిలలాడుతున్న రూపాయి

- భారత రూపాయి మారకం విలువ సరికొత్త రికార్డు కనిష్ఠానికి
- ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి మరో 18 పైసలు బలహీనపడి, మునుపెన్నడూ లేని విధంగా 88.50 వద్ద ముగిసింది.
- మార్కెట్‌లో డాలర్‌కు డిమాండ్ పెరిగి, రూపాయిపై తీవ్ర ఒత్తిడి నెలకొంది





## కాంగ్రెస్ ఎంపీ 'నెపోకిడ్' పోస్ట్

- రాహుల్ గాంధీ గురించేనంటూ భాజపా సెటైర్లు
- "2023లో శ్రీలంక, 2024లో బంగ్లాదేశ్, 2025లో నేపాల్‌లో ప్రభుత్వాలు కూలిపోయాయి



## త్వరలో వందే భారత్ స్లీపర్..!

- రైల్వే మంత్రి క్లారిటీ
- ప్రస్తుతం ఒక రైలు దిల్లీలో సిద్ధంగా ఉంది
- మరో రైలు అక్టోబర్ 15 నాటికి సిద్ధమవుతుంది

## మెరుగైన విద్యుత్ సరఫరా కోసం

# రూ.5,500 కోట్లు

- భవిష్యత్ అవసరాల కోసం 14 ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- ట్రాన్స్ కో చేపట్టే వివిధ పనులతో నెట్ వర్క్ ఓవర్ లోడ్ తగ్గడంతో పాటు లో ఓల్టేజ్ సమస్యలను తగ్గించడానికి అవకాశం
- రాష్ట్రంలో 6 నుంచి 8 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుంది
- పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా, భవిష్యత్ అవసరాల కోసం 14 ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణాలను చేపడుతున్నాం



**అమరావతి**

గృహ, పారిశ్రామిక, వ్యవసాయ అవసరాల భవిష్యత్ డిమాండ్ తీర్చడానికి ట్రాన్స్ కో పరిధిలోని 68 ప్రాంతాల్లో రూ.5,500 కోట్లతో వివిధ అభివద్ధి పనులు చేపట్టామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ సబ్ స్టేషన్లకు సంబంధించి ఎమ్మెల్సీలు బీదా రవిచంద్ర యాదవ్, పేరాబత్తుల రాజశేఖర్, బీటీ నాయుడులు అడిగిన ప్రశ్నకు మంగళవారం నాడు శాసన మండలిలో మంత్రి గొట్టిపాటి సమధానం చెప్పారు. ట్రాన్స్ కో చేపట్టే వివిధ పనులతో నెట్ వర్క్ ఓవర్ లోడ్ తగ్గడంతో పాటు లో ఓల్టేజ్ సమస్యలను తగ్గించడానికి అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 6 నుంచి 8 శాతం విద్యుత్ వినియోగం పెరుగుతుందన్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా, భవిష్యత్ అవసరాల కోసం 14 ప్రాంతాల్లో సబ్ స్టేషన్ల నిర్మాణాలను చేపడుతున్నామని స్పష్టం చేశారు. పనులన్నీ పూర్తయితే లో ఓల్టేజ్ సమస్య కూడా తగ్గుతుందని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 400 కేవీ సబ్ స్టేషన్లు 18, 220 కేవీ సబ్ స్టేషన్లు 113తో పాటు 132 కేవీ సబ్ స్టేషన్లు 244 ఉన్నాయని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న - మిగతా3లో



## మార్కాపురంలో 625 పడకలతో పీపీపీ విధానంలో వైద్య కళాశాల

గిరిజన ప్రాంతాల్లో 90 శాతం వైద్యుల పోస్టుల భర్తీ

శాసనసభలో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

**అమరావతి**

గిరిజన ప్రాంతాల్లోని ఆసుపత్రుల్లో వైద్యుల పోస్టుల భర్తీకి అధిక ప్రాధాన్యత నిస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర శాసనసభలో - మిగతా3లో

## కోర్టులేమైనా డబ్బు రికవరీ ఏజెంట్లా?

- సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులుగా మార్చే ధోరణిపై అసహనం
- డబ్బు రికవరీ వంటి సివిల్ వివాదంలో అరెస్ట్‌ను ఒక సాధానంగా ఉపయోగించకూడదు
- క్రిమినల్ చట్టాన్ని దుర్వినియోగం చేస్తోన్న ట్రెండ్‌ను ఇది ప్రతిబింబిస్తోంది



# 11 రాష్ట్రాలు విపరీత అప్పులు

**న్యూఢిల్లీ :** దేశంలో రెవెన్యూ మిగులు రాష్ట్రాలు, అలాగే రెవెన్యూ లోటు రాష్ట్రాలపై కాగ్ ఆడిట్ నిర్వహించింది. కాగ్ ఆడిట్ ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెవెన్యూ మిగులు రాష్ట్రాల్లో తెలంగాణ ఉండగా, రెవెన్యూ లోటు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉంది. మార్చి 2023 నాటికి దేశంలోని 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులులో ఉండగా, మిగిలిన 12 రాష్ట్రాలు మాత్రం రెవెన్యూ లోటులో ఉన్నాయని కాగ్ ప్రకటించింది. రెవెన్యూ మిగులు ఉన్న 16 రాష్ట్రాల్లో ఉత్తర్‌ప్రదేశ్ రూ. 37 వేల 263 కోట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. గుజరాత్, ఒడిశా తదితర రాష్ట్రాలు తరువాత స్థానాల్లో ఉన్నాయి. అంటే 16 రాష్ట్రాల్లో మాత్రమే వ్యయానికి మించిన ఆదాయం సమకూరింది.

పదేళ్లలో దేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగింది. రాబోయే ఐదేళ్లలో మూడోస్థానంలో నిలవడమే తమ లక్ష్యం అని బీజేపీ నేతలు పదే పదే చెప్పుకుంటున్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టోలోనూ దీనిని ప్రధానంగా పేర్కొన్నారు. 5 స్థానానికి వచ్చింది నిజమే కానీ, మూడోస్థానం అంత ఈజీ కాదు. ఇక ఆర్థికంగా ఎదిగినా.. అప్పుల్లో కూడా గణనీయమైన వృద్ధి కనిపిస్తోంది. కాగ్ తాజా నివేదిక ప్రకారం, 2013?14 నుంచి 2022?23 వరకు 28 రాష్ట్రాల మొత్తం ప్రభుత్వ రుణం 17.57 లక్షల కోట్ల నుండి 59.60 లక్షల కోట్లకు చేరింది, అంటే 3.3 రెట్లు పెరిగింది. ఈ పరిణామం రాష్ట్రాల ఆర్థిక ఉత్పాదకతను బలహీనపరుస్తూ, స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జీఎస్‌డీపీ)లో రుణ శాతం 16.66 నుంచి 23 శాతానికి పెరిగింది. ఇది దేశ జీడీపీలో 22.17 శాతానికి సమానమైన 268.9 లక్షల కోట్ల భారాన్ని సృష్టించింది. ఈ ట్రెండ్ ఆర్థిక వృద్ధి మూలాలను దెబ్బతీస్తూ, భవిష్యత్ పెట్టుబడులకు అడ్డంకిగా మారుతోంది.రుణ స్థాయిలు రాష్ట్రాల మధ్య విస్తృతంగా మారుతున్నాయి. 2023 చివరి నాటికి, పంజాబ్ 40.35 శాతం జీఎస్‌డీపీతో అత్యధికం, నాగాలాండ్ 37.15 శాతం, పశ్చిమ బెంగాల్ 33.70 శాతంతో వచ్చాయి. ఇక బీజేపీ పాలిత గుజరాత్ 16.37 శాతం, మహారాష్ట్ర 14.64 శాతం రుణాలు నమోదయ్యాయి, అయితే ఒడిశా 8.45 శాతంతో తక్కువ రుణాలు తీసుకుంది. మొత్తంగా, ఎనిమిది రాష్ట్రాలు 30 శాతం మించిన రుణాలతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ వైవిధ్యం పాలనా విధానాలు, ఆదాయ వనరుల పంపిణీలోని అసమానతలను ప్రతిబింబిస్తుంది.ఆంధ్రప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, కేరళ, బీహార్, తమిళనాడు సహా 11 రాష్ట్రాలు 2023లో ఆర్థిక నిబంధనలు ఉల్లంఘించి రోజువారీ ఖర్చులకు కూడా రుణాలు సేకరించాయి. రుణాలు పెట్టుబడులకు మాత్రమే పరిమితం కావాలి, కానీ ఈ రాష్ట్రాలు బాండ్లు, ట్రెజరీ బిల్లులు, బ్యాంకు రుణాలు, ఆర్‌బీఐ వేయ్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఎల్‌ఐసీ, నాబార్డ్ వంటి మార్గాల ద్వారా దీన్ని చేశాయి. ఇది రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని హరించాయి. దీర్ఘకాలిక స్థిరత్వానికి ముప్పుగా మారింది.కాగ్ నివేదిక మోడీ పాలనా దశలో రాష్ట్రాల రుణాల భారాన్ని స్పష్టంగా వెల్లడించింది. ఆర్థిక సమతుల్యత లోపాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలు కేంద్ర?రాష్ట్ర సంబంధాల్లోని ఒత్తిడిని, ఆదాయ పంపిణీలోని సమస్యలను గుర్తుచేస్తాయి. రుణ నిర్వహణపై దృష్టి సారించకపోతే, దేశ ఆర్థిక వృద్ధి మందగించే ప్రమాదం ఉంది. యూపీ తొలి స్థానంలో ఉండగా, గుజరాత్ రూ. 19 వేల 865 కోట్లు, ఒడిశా రూ. 19 వేల 456 కోట్లు, ఝార్ఖండ్ రూ. 13 వేల 564 కోట్లు, కర్ణాటక రూ. 13 వేల 494 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 5లో నిలిచాయి. ఛత్తీస్‌గఢ్ రూ.8,592 కోట్లుతో 6వ స్థానం, తెలంగాణ రూ. 5,944 కోట్ల రెవెన్యూ మిగులుతో 7వ స్థానంలో నిలిచింది. ఉత్తరాఖండ్ రూ.5,310 కోట్లు, మధ్యప్రదేశ్ రూ.4,091 కోట్లు, గోవా రూ.2,399 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 10లో ఉన్నాయి.ఇదే సమయంలో 12 రాష్ట్రాలలో రెవెన్యూ లోటు ఉందని కాగ్ పేర్కొంది. ఆ రెవెన్యూ లోటు మొత్తం రూ. 2,22,648 కోట్లుగా ఉంది. ఈ రాష్ట్రాల్లో ఆదాయం కంటే వ్యయం ఎక్కువగా ఉంది. 2022-23లో రాష్ట్రాల రెవెన్యూ లోటును భర్తీ చేసేందుకు 14వ ఆర్థిక సంఘం రూ. 86,201 కోట్లు విడుదల చేసింది. ఇది మొత్తం లోటులో 39 శాతంగా ఉంది. బిహార్, కేరళ, మేఘాలయ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో తమ రెవెన్యూ వ్యయంపై 90 నుండి 100 శాతం వరకు రాబడి అందుకున్నాయి. 2022-23లో రెవెన్యూ లోటు గ్రాంట్లు, ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ఇచ్చే మొత్తం గ్రాంట్లలో 50 శాతంగా ఉన్నాయి. రాజస్థాన్, అస్సాం, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో రెవెన్యూ ఆదాయం 80 నుండి 90 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ లలో రెవెన్యూ ఆదాయం 75 నుంచి 80 శాతం వరకు ఉంది. అత్యధికంగా రెవెన్యూ లోటు పశ్చిమ బెంగాల్ (15.76 శాతం) కలిగి ఉంది, తరువాత స్థానాల్లో కేరళ 15.28 శాతం, ఆంధ్రప్రదేశ్ 12.24 శాతం, హిమాచల్‌ప్రదేశ్ 10.88 శాతం వంటి రాష్ట్రాలు ఉన్నాయి. 10 రాష్ట్రాలు ఆర్థిక సంఘం మొత్తం గ్రాంట్లలో 94 శాతం పొందాయి. ఆరోగ్య, పంచాయతీ రాజ్, పట్టణ సంస్థలు, విపత్తు ప్రతిస్పందన నిధి వంటి విభాగాలకు రెవెన్యూ లోటు గ్రాంటు నుండి మంజూరు చేసిన మొత్తం రూ. 1,72,849 కోట్లు. 50 శాతం రెవెన్యూ గ్రాంట్ ఉండగా, అధికంగా పంచాయతీ రాజ్ శాఖకు 26 శాతం, పట్టణ స్థానిక సంస్థలకు 11 శాతం, విపత్తు నిధికి 10 శాతం గ్రాంటును కేంద్ర ప్రభుత్వం అందించింది.





# బెంగళూరులో డిపాజిట్ భారం

**బెంగళూరు :** భారతదేశ ఐటీ రాజధానిగా పేరొందిన బెంగళూరు, సిలికాన్ సిటీగా ఖ్యాతి గడించింది. ఇక్కడి ఇంటి అద్దెలు సామాన్యులకు ఆర్థిక భారంగా మారుతున్నాయి. జీతంలో అత్యధికంగా ఇంటి అద్దెకే చెల్లించాల్సి వస్తోంది. అడ్వాన్స్ డిపాజిట్ డిమాండ్‌లు జనసామాన్యాన్ని, ముఖ్యంగా ఐటీ ఉద్యోగులను కలవరపెడుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో ఈ అంశంపై తీవ్ర చర్చ జరుగుతోందిఇటీవల రెడిట్‌లో ఓ వినియోగదారు బెంగళూరులోని పణత్తూరు ప్రాంతంలో ఒక ఫ్లాట్‌కు నెలకు రూ.70 వేల అద్దె, రూ.5 లక్షల డిపాజిట్ అడుగుతున్నారని పోస్ట్ చేశాడు. ఈ పోస్ట్ ఐటీ ఉద్యోగులు, స్థానికుల మధ్య భారీ చర్చకు దారితీసింది. ట్రాఫిక్ సమస్యలు, వర్షంతో నీటితో నిండిపోయే రోడ్ల మధ్య ఇంత భారీ అద్దె డిమాండ్ చేయడంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకరు 'ఇంత అద్దె భారం ఉంటే జీవనం ఎలా సాగించగలం?' అని ప్రశ్నించగా, మరొకరు చమత్కారంగా 'కార్యాలయానికి దగ్గరగా ఉంటే చిన్న గదికైనా భారీ అద్దె చెల్లిస్తారు, కానీ ట్రాఫిక్‌లో చిక్కుకుంటారు' అని వ్యాఖ్యానించారు. ఇక పణత్తూరులో సగటు అద్దె రూ.41 వేలు ఉండగా, రూ.70 వేల అని పేర్కొనడంపై స్థానికులు అభ్యంతరం తెలుపుతున్నారు.

అద్దెల పెరుగుదలకు కారణాలు

బెంగళూరులో ఇంటి అద్దెలు గతంలో ముంబై, ఢిల్లీలతో పోలిస్తే సాపేక్షంగా తక్కువగా ఉండేవి. అయితే, కొవిడ్?19 మహమ్మారి తర్వాత పరిస్థితులు గణనీయంగా మారాయి. ఈ అద్దెల పెరుగుదలకు కొన్ని కీలక కారణాలు ఉన్నాయి.

? కోవిడ్ తర్వాత ఐటీ సంస్థలు కార్యాలయాలకు తిరిగి రావాలని ఉద్యోగులను కోరడంతో, బెంగళూరుకు తిరిగి వచ్చే ఉద్యోగుల సంఖ్య పెరిగింది. ఇది గృహాల డిమాండ్‌ను పెంచింది.



? ఇళ్ల నిర్మాణం తగ్గడంతో సరఫరా డిమాండ్‌కు సరిపడటం లేదు, ఫలితంగా అద్దెలు పెరిగాయి.


? రద్దీగా ఉండే రోడ్లు, ట్రాఫిక్ సమస్యల కారణంగా ఉద్యోగులు కార్యాలయాలకు సమీపంలో ఉండేందుకు ఎక్కువ అద్దెలు చెల్లించడానికి సిద్ధపడుతున్నారు.

? స్థానికుల అభిప్రాయం ప్రకారం, మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా అద్దెలు పెరుగుతాయని, ఇది సహజమైన ఆర్థిక ఒడిదుడుకుల ఫలితమని చెబుతున్నారు.

మల్లేశ్వరం వంటి ప్రాంతాల్లో ట్రిబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్‌లకు రూ.లక్షకు పైగా అద్దె ఉండగా, 11 నెలల డిపాజిట్ వసూలు సాధారణమైంది. ఇంటిని ఖాళీ చేసేటప్పుడు రిపేర్, పెయింటింగ్ ఖర్చుల పేరుతో డిపాజిట్‌లోంచి ఒక నెల అద్దె మొత్తాన్ని కోతపెట్టడం సర్వసాధారణంగా మారింది. ఇది అద్దెదారులకు అదనపు ఆర్థిక భారంగా పరిణమిస్తోంది. బెంగళూరు ఐటీ రాజధానిగా ఉండటం వల్ల ఆర్థిక అవకాశాలు ఎన్నో అందిస్తున్నప్పటికీ, ఇంటి అద్దెల భారం సామాన్యులకు, ఐటీ ఉద్యోగులకు సవాలుగా మారింది. సోషల్ మీడియా చర్చలు ఈ సమస్య యొక్క తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి.

# కాంగ్రెస్ ఎంపీ 'నెపోకిడ్' పోస్ట్

**ఇంటర్నెట్‌డెస్క్:** శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్ చవిచూసిన రాజకీయ అస్థిరతలపై కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ చేసిన పోస్టు రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఆయన రాహుల్ గాంధీని ఉద్దేశించే పోస్టు పెట్టారని భాజపా సెటైర్ వేయగా.. కొంతమంది వ్యక్తుల ఆలోచనాశక్తిని పెంచాలని తాను కోరుకుంటున్నట్లు తివారీ కౌంటర్ ఇచ్చారు. ఇంతకీ ఏం జరిగిందంటే..? "2023లో శ్రీలంక, 2024లో బంగ్లాదేశ్, 2025లో నేపాల్‌లో ప్రభుత్వాలు కూలిపోయాయి. ఇప్పుడు ఫిలిప్పైన్స్‌లో ఫెర్దినాండ్ మార్కోస్ జూనియర్‌కు వ్యతిరేకంగా నిరసనలు జరుగుతున్నాయి. ప్రత్యేక అధికారాలు జెన్-ఎక్స్, వై, జీకు ఇక ఏమాత్రం ఆమోదయోగ్యం కావు" అని నెపోకిడ్స్ హ్యాష్‌ట్యాగ్‌ను జతచేశారు. అలాగే సవాళ్లు ఎదుర్కొంటున్న రాజవంశాల గురించి ప్రస్తావించారు. ఈ పోస్టుపై భాజపా వ్యంగ్యాస్త్రాలు గుప్పించింది. "కాంగ్రెస్ సీనియర్ నేత, అసమ్మతి గ్రూపు జీ-23 సభ్యుడైన మనీశ్ తివారీ.. భారత రాజకీయాల్లో తిరుగులేని నెపోకిడ్ రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకున్నారు. జెన్-జీ సంగతి పక్కనపెడితే.. పార్టీ సీనియర్ నేతలే రాహుల్ అనుసరిస్తోన్న తిరోగమన రాజకీయాల పట్ల విసిగిపోయారు" అని భాజపా నేత అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా స్పందించారు. అంతర్గతంగానే వ్యతిరేకత ఉందనే అర్థంలో రాసుకొచ్చారు.



**ప్రజాధనం.. మీ నేత విగ్రహాలకా?: సుప్రీంకోర్టు**

దీనిపై తివారీ కౌంటర్ ఇచ్చారు. "కొంతమంది ఆలోచనా శక్తి పెరగాలని నేను ఆ దేవుడిని కోరుకుంటున్నాను. దక్షిణ, తూర్పు ఆసియాలో జరుగుతున్న పరిణామాలు జాతీయ భద్రతా ప్రభావాలను కలిగి ఉన్నాయి. అవి ఎందుకు జరుగుతున్నాయో సరైన కోణంలో అర్థం చేసుకోవాలి" అని సూచించారు. ఇదిలాఉంటే.. కాంగ్రెస్‌కు సమర్థ నాయకత్వం కావాలని, సంస్థాగతంగా పునర్నిర్మాణం జరగాలని కొందరు సీనియర్ నేతలు పార్టీని బహిరంగంగానే విమర్శించిన సంగతి తెలిసిందే. ఆ నేతల గ్రూపును జీ-23గా పిలుస్తున్నారు.

## జీఎస్టీ సంస్కరణలు..
## వేడుకల తొలిరోజు 80వేల కార్ల విక్రయాలు




**న్యూ డిల్లీ :** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు అమలులోకి తీసుకువచ్చింది. నవరాత్రి (ఈ నెల 22న) వేడుకల తొలిరోజున అమలులోకి రాగా.. ఆటో మొబైల్ రంగానికి భారీగా ఊతమిచ్చాయి. ఓ వైపు జీఎస్టీ సంస్కరణలు.. మరో వైపు నవరాత్రి వేడుకల ప్రారంభంతో దేశంలోని అన్ని కార్ల షోరూమ్‌లు వినియోగదారులతో కళకళలాడుతున్నాయి. వినియోగదారుల రద్దీ పెరగడంతో పలు కంపెనీలు సోమవారం రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిపాయి. కేంద్రం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా చిన్న కార్లు, ఎస్‌యూవీలపై 28 నుంచి 18శాతానికి జీఎస్టీ తగ్గించిన విషయం తెలిసిందే. ఇది కొనుగోలుదారులను ఆకర్షించింది. భారత్‌లో అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి సోమవారం మాత్రమే 80వేల కంటే ఎక్కువగా ఎక్వైరీస్ రాగా.. దాదాపు 30వేల వాహనాలను డెలివరీ చేసింది. ఇక హ్యూందాయ్ సైతం 11వేల యూనిట్లు విక్రయించింది. కంపెనీలు జీఎస్టీ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందిస్తుండడంతో వినియోగదారులు కార్లను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు.మారుతి, హ్యుందాయ్ తదితర అనేక కంపెనీలు జీఎస్టీ తగ్గింపునకు తోడు అదనంగా డిస్కౌంట్స్‌ను ఇస్తున్నాయి. మారుతి వాహనాలపై రూ.1.29లక్షల వరకు భారీ డిస్కౌంట్స్ ఇస్తున్నది. మారుతి ఎస్-ప్రెస్సో కారు ధర రూ.1.29 లక్షలు తగ్గించి ప్రస్తుతం రూ.3.50 లక్షల ప్రారంభ ధరకు అమ్ముతున్నారు. మహీంద్రా బొలెరో, బొలెరో నియో రూ.2.56 లక్షల వరకు తగ్గాయి. టాటా పంచ్, కియా సైరోస్ కూడా రూ.1.6 లక్షల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది. ఈ పండుగ సీజన్ ఆటోమొబైల్ కంపెనీలకు కీలక సమయం. ఎందుకంటే ఇది వారి వార్షిక అమ్మకాలు ఈ సమయంలో గణనీయంగా ఉంటాయి. గత కొన్ని నెలలుగా భారత ప్రయాణీకుల వాహన పరిశ్రమ బలహీనమైన అమ్మకాలతో ఇబ్బంది పడుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో అమ్మకాలు దాదాపుగా స్థిరంగా ఉన్నాయి. సంవత్సరం వారీగా వృద్ధి మొదట్లో 1-4శాతం ఉంటుందని అంచనా వేసింది. అయితే, జీఎస్టీ తగ్గింపు నేపథ్యంలో ఈ వృద్ధి రేటు 5నుంచి7శాతానికి చేరుకుంటుందని అంచనా. ఎస్అండ్‌పీ గ్లోబల్ మొబిలిటీ కూడా 2026కి భారతదేశంలో ప్రయాణీకుల వాహన పరిశ్రమకు దాని వృద్ధి అంచనాను 4.1శాతం నుంచి 8.5శాతానికి పెంచింది. ఆటోమొబైల్ రంగం త్వరలో మాంద్యం నుంచి బయటపడే అవకాశం ఉందని అంచనా వేసింది.

## విలవిలలాడుతున్న రూపాయి



**ముంబై :** అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ సరికొత్త రికార్డు కనిష్ఠానికి పడిపోయింది. మంగళవారం ఫారెక్స్ మార్కెట్‌లో రూపాయి మరో 18 పైసలు బలహీనపడి, మునుపెన్నడూ లేని విధంగా 88.50 వద్ద ముగిసింది. సోమవారం నాటి ముగింపు 88.32తో పోలిస్తే ఈ పతనం నమోదైంది. ఇది రూపాయికి ఆల్ టైమ్ రికార్డు కనిష్ఠ స్థాయి.విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ) భారత ఈక్విటీ మార్కెట్ల నుంచి పెట్టుబడులను ఉపసంహరించుకొని, భారీగా డాలర్లను కొనుగోలు చేయడమే రూపాయి పతనానికి తక్షణ కారణంగా కనిపిస్తోంది. సోమవారం ఒక్కరోజే ఎఫ్‌పీఐలు రూ. 2,900 కోట్ల విలువైన షేర్లను విక్రయించారని ఫిన్‌రెక్స్ ట్రెజరీ అడ్వైజర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ భన్సాలీ తెలిపారు. దీంతో మార్కెట్‌లో డాలర్‌కు డిమాండ్ పెరిగి, రూపాయిపై తీవ్ర ఒత్తిడి నెలకొందని ఆయన వివరించారు.దీనికి తోడు, భారత వస్తువులపై అమెరికా సుంకాలు పెంచడం, హెచ్-1బీ వీసాలపై భారీగా ఫీజులు విధించడం వంటి అంశాలు కూడా రూపాయిపై దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని నిపుణులు అంటున్నారు. మార్కెట్‌లో డాలర్ల సరఫరాదారుగా భారతీయ రిజర్వు బ్యాంకు (ఆర్‌బీఐ) ఉన్నప్పటికీ, కరెన్సీ పతనాన్ని అడ్డుకోవడానికి నేరుగా జోక్యం చేసుకోవడం పరిమితంగానే ఉందని భన్సాలీ పేర్కొన్నారు. ఈ వారం కొన్ని ఐపీవోల ద్వారా రూ. 7,500 కోట్లు మార్కెట్‌లోకి వచ్చినప్పటికీ, డాలర్ల కొనుగోళ్ల ముందు ఆ మొత్తం సరిపోలేదని ఆయన తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న వాణిజ్య విధాన అనిశ్చితి, రిస్క్ తీసుకోవడానికి ఇన్వెస్టర్లు వెనుకాడటం కూడా రూపాయి పతనానికి దోహదపడింది. అయితే, అక్టోబర్ 19న జరిగే సమావేశంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించే అవకాశం ఉందని షిన్హాన్ బ్యాంక్ ఇండియా ట్రెజరీ హెడ్ కునాల్ సోధానీ అంచనా వేశారు. ఈ ఏడాది సెప్టెంబర్ ఆరంభంలో డాలర్‌తో రూపాయి 88.44 వద్ద ముగిసి, అప్పటి రికార్డు కనిష్ఠాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ రికార్డును కూడా అధిగమించి మరింత బలహీనపడింది.

## త్వరలో వందే భారత్ స్లీపర్..!

**ఇంటర్నెట్ డెస్క్:** వందే భారత్ స్లీపర్ సర్వీసులకు సంబంధించి రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక విషయం వెల్లడించారు. ప్రస్తుతం ఒక రైలు దిల్లీలో సిద్ధంగా ఉందని, మరో రైలు అక్టోబర్ 15 నాటికి సిద్ధమవుతుందన్నారు. అది వచ్చిన వెంటనే రెండు కలిపి ప్రారంభిస్తామన్నారు. దిల్లీలో విలేకరులతో మాట్లాడిన ఆయన.. రైల్వే శాఖ గత పదేళ్లలో చేపట్టిన పలు కీలక ప్రాజెక్టుల వివరాలను వెల్లడించారు. ఇక వందే భారత్ స్లీపర్ విషయానికొస్తే.. రెగ్యులర్ సర్వీసులు కొనసాగించాలంటే కనీసం రెండు రైళ్లు అవసరమని, అందుకే మరో దానికోసం వేచి చూస్తున్నామన్నారు. ఆ తర్వాతే ఏ మార్గంలో నడపాలనేది నిర్ణయిస్తామన్నారు. అయితే, బిహార్‌లో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు దిల్లీ నుంచి పట్నా మధ్య ప్రారంభించే అవకాశం ఉందనే ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి.

## కోర్టులేమైనా డబ్బు రికవరీ ఏజెంట్లా?



**ఇంటర్నెట్‌డెస్క్:** కోర్టులు డబ్బులు రికవరీ చేసే ఏజెంట్లు కాదని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది సివిల్ వివాదాలను క్రిమినల్ కేసులుగా మార్చే ధోరణిపై అసహనం వ్యక్తంచేసింది.

ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ కేసును విచారిస్తూ ఈవిధంగా స్పందించింది. డబ్బు రికవరీ వంటి సివిల్ వివాదంలో అరెస్ట్‌ను ఒక సాధనంగా ఉపయోగించకూ దదని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. ఆ వివాదంలో కిడ్నాప్ అభియోగాలు మోపడంపై ఆందోళన వ్యక్తంచేసింది. క్రిమినల్ చట్టాన్ని దుర్వినియోగం చేస్తోన్న ట్రెండ్‌ను ఇది ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించింది. జస్టిస్ డెలివరీ సిస్టమ్‌కు ఈ కేసు తీవ్ర ముప్పు అని పేర్కొంది. "బకాయిల మొత్తాన్ని వసూలుచేయడానికి కోర్టులేమీ రికవరీ ఏజెంట్లు కావు. న్యాయవ్యవస్థ దుర్వినియోగాన్ని అనుమతించబోం" అని తేల్చిచెప్పింది. అరెస్టులు చేసే ముందు తమవద్దకు వచ్చిన కేసు క్రిమినలా..?సివిలా..? అని పోలీసులు సరిగా పరిశీలించాలని సూచించింది. ఇలాంటి కేసులు పోలీసుల్ని క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టివేస్తాయని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం తరఫున హాజరైన అడిషనల్ సొలిసిటర్ జనరల్ కేఎం నటరాజ్ అంగీకరించారు. కొన్ని సందర్భాల్లో అలాంటి గందరగోళం ఉంటుందన్న సుప్రీం ధర్మాసనం.. సివిల్ వివాదాల్లో వేధింపుల సాధనంగా క్రిమినల్ చట్టాలను ఉపయోగించకుండా నిరోధించేందుకు తెలివిగా వ్యవహరించాలని సూచించింది.

# ఎమ్మెల్యేలపై చర్యలు...



**అమరావతి :** అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిన వైసీపీ? 11మంది ఎమ్మెల్యేలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో ఆ పార్టీకి టెక్నికల్‌గా ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కలేదు. అయితే? సభలో నాలుగు పార్టీలు ఉండగా? మూడు కూటమి మిత్రపక్షాలే. ఇక మిగిలి ఉంది మేమే కాబట్టి? మాకు ఆ హోదా కావాలన్నది వైసీపీ డిమాండ్. ప్రధాన ప్రతిపక్ష హోదా ఎలాపడితే అలా ఇచ్చేసేదికాదని, సభా నియమాల ప్రకారం నడుచుకుంటూ అందుకు తగ్గట్టు జనం ఇచ్చిన తీర్పును బట్టే ఇచ్చేదన్నది ప్రభుత్వ వాదన. ఈ విషయంలో వైసీపీ కోర్ట్‌కు వెళ్ళినా లక్ష్యం మాత్రం నేరవేరలేదు. తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వకపోతే సభలో ఎక్కువ సమయం మాట్లాడే అవకాశం ఉండదు కాబట్టి మేం? అసెంబ్లీకి రాబోమంటూ? పట్టుదలగా ఉన్నారు మాజీ సీఎం జగన్. ఈ పరిస్థితుల్లో? వైసీపీ ఎమ్మెల్యేలకు కొత్త భయం పెరుగుతున్నట్టు చెప్పుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాలు జరిగే ప్రతీసారి వైసీపీ వాళ్లు సభకు రావాలి.. రాకుంటే చర్యలు తప్పవని అంటున్నారు స్పీకర్, డిప్యూటీ స్పీకర్. బడ్జెట్ సెషన్‌లో వైసీపీ సభ్యులు మమ అనిపించినా? టెక్నికల్‌గా అవి కౌంట్‌లోకి రాలేదు. దీంతో వరుసగా 60 రోజులు సభకు హాజరుకాని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవచ్చని తాజాగా హాట్ కామెంట్స్ చేశారు ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు.ప్రస్తుతం సెషన్ నడుస్తున్న క్రమంలో? సభకు హాజరవకుంటే? అనర్హత వేటు వేస్తామని, మీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు కూడా హెచ్చరించారు. ఇదే ఇప్పుడు పొలిటికల్ హాట్ అయ్యింది. తమ ఎమ్మెల్యేలపై చర్యల అంశంలో గతంలోనే స్పందించారు వైపీసీ అధ్యక్షుడు జగన్. వాళ్లకు బుద్ధి పుట్టినట్టు చర్యలు తీసుకోమనండి? ఎవరు కాదన్నారంటూ రియాక్ట్ అయ్యారాయన. తాజాగా వైసీపీ ఎల్పీ సమావేశంలో కూడా ఇదే అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వాళ్ళు ఈ అంశాన్ని జగన్ ముందు ప్రస్తావించటంతో ఆయన కూడా గతంలో స్పందించిన తరహాలోనే చర్యలు తీసుకోనివ్వండి.. చూద్దాం అన్నట్టు తెలిసింది. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించటానికే కదా? మనం సమయం అడుగుతోంది. టెక్నికల్ రీజన్స్‌తో ప్రతిపక్ష హోదా ఇవ్వకపోయినా కనీసం నిర్దిష్ట సమయం ఇస్తామని కూడా క్లారిటీగా చెప్పడం లేదు? 40 శాతం ఓట్లు వచ్చిన మనల్ని సాధారణ సభ్యులుగా పరిగణించి రెండు, మూడు నిమిషాల సమయం ఇస్తే సరిపోదు కదా.. అని జగన్ అన్నట్టు చెప్పుకుంటున్నారు. అదే సమయంలో? సభకు వెళ్ళని సభ్యుల మీద ఏకపక్షంగా చర్యలు తీసుకోవడం కూడా సాధ్యం కాదనేది వైసీపీ వర్షన్. చర్యలు తీసుకోబోయే ముందు స్పీకర్ వైసీపీ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలి. ఆ నోటీసులకు వాళ్ళు సమాధానం చెప్పాలి. ఆ సమాధానాలకు సంతృప్తి చెందక పోతేనే.. స్పీకర్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.అయితే ఈ విషయంలో ఇప్పటికే వైసీపీ కోర్ట్‌కు వెళ్లి ఉండటం, స్పీకర్ యాక్షన్ తీసుకున్నా తిరిగి కోర్టును ఆశ్రయించే అవకాశం ఉండటం లాంటి కారణాలతో సాగదీత ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. అంతేతప్ప ఇప్పటికిప్పుడు యాక్షన్ తీసుకునే అవకాశం ఉండకపోవచ్చన్నది విశ్లేషకుల మాట. దీంతో ఒకరిద్దరు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు మినహా మిగతా వారిలో దాని గురించి అంత టెన్షన్ లేనట్టు తెలుస్తోంది. ఒకవేళ సీరియస్ యాక్షన్ తీసుకున్నా? దానికి విరుగుడు మందును పార్టీ అధినేత జగన్ ఎలాగూ సిద్దం చేస్తారు కాబట్టి కంగారేం లేదన్నది సీనియర్ ఎమ్మెల్యేల అభిప్రాయం అట. సభకు హాజరవలేదని ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకున్న దాఖలాలు దేశంలో ఎక్కడా లేవని గుర్తు చేస్తున్నారు పొలిటికల్ పండిట్స్. రాజకీయ సవాళ్ళకు, చట్టపరంగా తీసుకునే చర్యలకు చాలా తేడా ఉంటుందని భావిస్తున్నారు. అయితే? ఇవన్నీ తెలియకుండానే స్పీకర్, డిప్యూటీ స్పీకర్ కామెంట్స్ చేస్తారా అన్నది ఇంకో క్వశ్చన్. దీంతో గవర్నమెంట్ యాక్షన్, అందుకు వైసీపీ రియాక్షన్ ఎలా ఉండబోతున్నాయన్నది ఆసక్తికరంగా మారింది.

# అసెంబ్లీకి వైసీపీ ఎమ్మెల్యేలు... జగన్‌తో విబేధిస్తున్న ఆ ఆరుగురు



**విశాఖపట్టణం :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు పార్టీకి గుడ్ బై చెబుతారా? తమంతట తాము బయటకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారా? లేకుంటే అధికార పార్టీ ప్రలోభ పెడుతోందా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. ఉమ్మడి విశాఖ జిల్లా అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం తాజాగా ఒక ప్రకటన చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్ళిపోయే అవకాశం లేదని తేల్చి చెప్పారు. చివరి వరకు తమ కుటుంబం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతుందని.. జగన్మోహన్ రెడ్డికి అత్యంత విధేయులమని చెప్పుకునే ప్రయత్నం చేశారు. అయితే ఉన్నపలంగా వైసీపీ ఎమ్మెల్యే ఇప్పుడు పార్టీ మారడం లేదని చెప్పడం మాత్రం హాట్ టాపిక్ అవుతోంది. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీలు టిడిపిలో చేరడం కూడా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఏడాది పాటు ఎదురుచూసిన వారు ఇప్పుడు చేరుతుండడం ఆసక్తికరంగా మారింది. అదే సమయంలో బిజెపిలోకి ఒక ఎమ్మెల్సీ వెళ్లడం కూడా చర్చకు దారితీస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చుట్టూ ఏదో జరుగుతోందన్న అనుమానం బలపడుతోంది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 11 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. అందులో ఐదుగురు పార్టీలో సీనియర్లు. ఆపై జగన్మోహన్ రెడ్డి సొంత సామాజిక వర్గానికి చెందినవారు. మిగతా వారు మాత్రం కొత్తవారే. కూటమి ప్రభంజనాన్ని సైతం తట్టుకొని నిలబడ్డారు. అయితే వారు అసెంబ్లీకి వెళ్లి అధ్యక్షా అనాలని ఎక్కువ మందికి ఆలోచన ఉంటుంది. ఎందుకంటే ఎమ్మెల్యేగా గెలిచి సభలో అడుగుపెట్టడం అనేది ప్రతి ఒక్కరి కల. కానీ జగన్మోహన్ రెడ్డి రాజకీయ కోణంలో ఆలోచించి సభకు గైర్హాజరవుతున్నారు. అయితే వైసీపీకి తక్కువ మంది ఎమ్మెల్యేలు ఉన్నా.. అందులో ఎక్కువ మంది జగన్ నిర్ణయాన్ని తప్పుపడుతున్నారు. దీంతో వారంతా అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.ఏపీలో అసెంబ్లీ సమావేశాలు ఈనెల 18న ప్రారంభం అయ్యాయి. అదే రోజు జగన్ పార్టీ ఎమ్మెల్యేలు తో సమావేశం అయ్యారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని తేల్చి చెప్పారు. సభకు హాజరైన మాట్లాడే అవకాశం ఇవ్వనందున.. మనం సభకు వెళ్లడం వృధా ప్రయాస అని చెప్పుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఒకరిద్దరు ఎమ్మెల్యేలు బాహటంగానే వ్యాఖ్యానాలు చేసినట్లు ప్రచారం సాగుతోంది. సభకు వెళితే బాగుంటుందన్న అభిప్రాయం వినిపించింది. అయితే సీనియర్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సారథ్యంలో మీరు సభకు వెళ్ళొచ్చని జగన్ ఎమ్మెల్యేలతో అన్నట్లు కూడా టాక్ నడిచింది. కానీ అందుకు పెద్దిరెడ్డి విముఖత చూపడంతో అక్కడితో ఆ చర్చ ఆగిపోయింది. జగన్ తిరిగి బెంగళూరు వెళ్ళిపోయారు.ఒకవైపు రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీల అంశంపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పాడేరు వైద్య కళాశాల విషయంలో కూడా ఉమ్మడి విశాఖ జిల్లా నేతలు ఆందోళన చేపట్టారు. అయితే పక్కనే ఉన్న అరకు ఎమ్మెల్యే మత్స్య లింగం మాత్రం హాజరు కాలేదు. ఆపై సీఎం చంద్రబాబు సమక్షంలో వైసీపీ ఎమ్మెల్సీలు టిడిపిలో చేరారు. దీంతో రాజకీయంగా కూటమి సరికొత్త ఆలోచనతో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. జగన్మోహన్ రెడ్డిని విభేదించి ఓ ఐదు, ఆరుగురు ఎమ్మెల్యేలు సభకు హాజరైతే ఇబ్బందుల్లో పెట్టవచ్చన్న ఆలోచనలో కూటమి ఉన్నట్లు తెలుస్తోంది. ప్రముఖంగా అరకు ఎమ్మెల్యే మత్స్య లింగం పేరు వినిపిస్తోంది. ఆయనతో పాటు ఓ ఐదుగురిని సభకు రప్పించి.. ప్రజాక్షేత్రంలో జగన్మోహన్ రెడ్డిని పలుచన చేయాలని ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## వైసీపీ హయాంలో రూ.4 వేల కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు

-మొదటిపేజీ తరువాయి

చర్చకు ఎందుకు లేవనెత్తలేదని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వం దిగేనాటికి రూ.4వేల కోట్లు బకాయిలు పెట్టారు. కోవిడ్ సమయంలో రూ.644 కోట్లు ఎగ్గొట్టారు. ఆర్టీఎఫ్ కింద 3వేల కోట్లు పెండింగ్ లో పెట్టారు. ఎంటీఎఫ్ కింద 895 కోట్లు పెండింగ్ లో పెట్టారు. 2024%-%25 ఏడాదికి వచ్చేసరికి కూటమి ప్రభుత్వంలో రూ.1,200 కోట్లు విడుదల చేశాం. పెండింగ్ లో ఉన్న రూ.1,400 కోట్లు వచ్చే మూడు నెలల్లో విడుదల చేస్తాం. వైసీపీ హయాంలో రూ.4వేల కోట్లు బకాయిలు పెట్టి ఇప్పుడు ఏవిధంగా మాట్లాడతారని కౌంటర్ ఇచ్చారు. దీనిపై వైసీపీ మండలి పక్షనేత బొత్స చర్చకు పట్టుబట్టగా.. బీఏసీలో ఈ అంశాన్ని ఎందుకు లేవనెత్తలేదని మంత్రి ఎండగట్టారు. కనీసం ఈ అంశాన్ని అడగలేదని చెప్పారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలపై చర్చకు సిద్ధమని, సభను వైసీపీ సభ్యులు తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. తమ డొల్లతనం బయటపడుతుందనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల అంశాన్ని బీఏసీలో లేవనెత్తలేదని చెప్పారు. విద్యారంగంపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. గతంలో విద్యారంగంపై చర్చ సందర్భంగా బొత్స సత్యనారాయణ, ఇతర వైసీపీ సభ్యులు వాకౌట్ చేశారని గుర్తుచేశారు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. దీనిపై చర్చకు సిద్ధం. సరైన ఫార్మాట్ లో రావాలని సూచించారు.

## సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం

-మొదటిపేజీ తరువాయి

తగ్గిపోతోంది. యూపీ, బిహార్ వల్లే భారత్‌లో జనాభా బ్యాలెన్స్ అవుతోంది. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య.. జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉంది. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మన వద్ద ఎక్కువే ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నారు. మన దేశంలో సగటు జీవిత కాలం 70 ఏళ్లుగా ఉంది. ఇమ్యునైజేషన్ 97 శాతం సాధించాం. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించాం. త్వరలోనే వంద శాతం సాధిస్తాం. గర్భిణుల్లో అనీమియా 32 శాతంగా ఉంది" అని వివరించారు.

**ప్రజారోగ్యంపైనా రాజకీయాలే!**

ప్రజల ఆరోగ్యం విషయంలో కొందరు రాజకీయాలు చేయడంపై మండిపడ్డారు. కొందరు ఏమీ తెలియకుండానే మాట్లాడుతూ రాజకీయ లబ్ధికి ప్రయత్నిస్తున్నారన్నారు. "ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజ్ ఉండాలని చెప్పింది నేనే. ప్రస్తుతం రాష్ట్రంలో 38 వైద్య కళాశాలలు ఉన్నాయి. వైకాపా హయాంలో 17 వైద్య కళాశాలలకు రూ.1550 కోట్లు ఇచ్చారు. సాలూరులో ట్రైబల్ వర్సిటీ పూర్తి చేసే బాధ్యతను మేం తీసుకున్నాం. వైకాపా చేసినట్లు మేం కూడా చేస్తే మరో 15 ఏళ్లు పడుతుంది. వైద్య కళాశాలల విషయంలో పీపీపీ విధానంలో ముందుకెళ్తున్నాం. మేంవచ్చాక కన్వీనర్ కోటా ఎంబీబీఎస్ సీట్లు పెరిగాయి. పీపీపీ అంటే తెలుసుకోవాలి. ఆర్థిక సంస్కరణల్లో భాగం. అనేక రంగాల్లో పీపీపీలు వస్తున్నాయి. సంపద సృష్టి జరిగింది. ఈ విధానం కింద పెట్టుబడిదారులు వస్తున్నారు" అని తెలిపారు.

## మార్కాపురంలో 625 పడకలతో పీపీపీ విధానంలో వైద్య కళాశాల

-మొదటిపేజీ తరువాయి

మంగళవారం జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి మాట్లాడారు. 'ఉద్యోగ, స్వచ్ఛంద ఉద్యోగ విరమణలవల్ల వైద్యుల కొరత ఏర్పడుతుండగా వెంటనే భర్తీకి చర్యలు తీసుకుంటున్నాం. ప్రజారోగ్యమే లక్ష్యంగా వాక్%-%ఇన్%-%ఇంటర్వ్యూలు కూడా నిర్వహిస్తున్నాం. పదోన్నతులు కూడా చేబడుతున్నాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన అనంతరం గిరిజన ప్రాంతాల్లోని 153 పీహెచ్సీలకు కలిపి 306 సివిల్ అసిస్టెంటు సర్జన్ పోస్టులు మంజూరయ్యాయి. ఇందులో ఖాళీగా ఉన్న 138కు 131 పోస్టుల (90%)ను గత 5 నెలల్లో భర్తీ చేశాం. ప్రస్తుతం 31 పోస్టులు (10%) ఖాళీగా ఉన్నాయి. వీటి భర్తీకి కూడా చర్యలు తీసుకుంటున్నాం. ప్రకాశం జిల్లా మార్కాపురం జిల్లా ఆసుపత్రిని బోధనాసుపత్రిగా మార్చేందుకు గత వైకాపా ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో గందరగోళం నెలకొన్నందున వైద్యులు, మౌలిక సదుపాయాలకు కొరత ఏర్పడింది. నిర్మాణాలకు రూ.47 కోట్లు మాత్రమే ఖర్చుపెట్టింది. 625 పడకలతో మార్కాపురం వైద్య కళాశాలను పీపీపీ విధానంలో నడపాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఇన్ సర్వీస్ కోటా పీజీ చేసేందుకు వెళ్లిన సుమారు 250 మంది వైద్యులు నవంబరులో రానున్నారు. వీరిని అవసరమైన ఆసుపత్రుల్లో నియమిస్తాం. కనిగిరి, కోవూరు, బచ్చిరెడ్డిపాలెంలోని ఆసుపత్రుల అభివద్ధికి చర్యలు తీసుకుంటాం. గుండెపోటుతో బాధపడే వారికి స్పెషలిస్టు వైద్యుల ద్వారా స్టెమీ విధానంలో రూ.45వేలు విలువచేసే ఉచిత ఇంజెక్షన్ చికిత్స అందిస్తున్నాం. స్టెమీ విధానంలో సుమారు 4వేల మంది రోగులు ప్రాణాపాయ పరిస్థితుల నుంచి కోలుకున్నారు. పీహెచ్సీ స్థాయిలో స్టెమీ విధానం అమలుకు స్పెషలిస్టు వైద్యుల అవసరముంది. పీహెచ్సీల్లో వీరు లేనందున అక్కడ స్టెమీ సౌకర్యాన్ని అందుబాటులోనికి తీసుకురావడం కష్టమవుతుంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలవల్ల మాతత్వ మరణాలు 38.8% నుంచి 30%కు తగ్గాయి' అని మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరించారు.

## మెరుగైన విద్యుత్ సరఫరా కోసం రూ.5,500 కోట్లు

-మొదటిపేజీ తరువాయి

చర్యలతో రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ డిమాండ్ అందుకోగలుగుతున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ, ఇండస్ట్రియల్ పాలసీలతో రాష్ట్రాంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఎంఓయులు చేసుకుంటున్నాయన్నారు. పరిశ్రమల విద్యుత్ వినియోగానికి పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఐటీ, పరిశ్రమలు, విద్యుత్ శాఖ సంయుక్త కార్యాచరణతో పని చేస్తున్నాయని తెలిపారు. భవిష్యత్ అవసరాల కోసం అవసరమైన చోట సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామని చెప్పారు. 63 ప్రాంతాల్లో 33 కేవీ సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామని మంత్రి స్పష్టం చేశారు. విశాఖపట్నం వంటి పట్టణాలలో వర్షాలు పడేప్పుడు, ఇతర సమయాల్లోనూ విద్యుత్ అంతరాయాల సమస్యలను పరిష్కరించడానికి స్కాడా సెంటర్ ను ఏర్పాటు చేశామని మంత్రి గొట్టిపాటి గౌరవ సభ్యులకు వివరించారు. స్కాడా సెంటర్ వేదికగా విశాఖ నగర పరిధిలోని సుమారు 110 సబ్ స్టేషన్ పనితీరు పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. స్కాడా సెంటర్ వేదికగా ఎక్కడ సమస్య ఉందో వెంటనే గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏ సమస్య అయినా ప్రభుత్వం దష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారానికి కషి చేస్తామని మంత్రి గొట్టిపాటి శాసనమండలి సాక్షిగా గౌరవ సభ్యులకు హామీ ఇచ్చారు.

# క్రాస్ క్లోవర్ లీఫ్ కోసం 127 ఎకరాలు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో బందరు పోర్టు శరవేగంగా రూపుదిద్దుకుంటోంది! దీనికి అనుసంధానంగా ఉన్న జాతీయ రహదారులను విస్తరించేందుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా నేషనల్ హైవే 65, నేషనల్ హైవేలను కలుపుతూ ఒక ప్రత్యేక కూడలిని నిర్మించనున్నారు. దీనివల్ల పోర్టుకు సరుకులు చేరవేయడం సులభమవుతుంది అంటున్నారు. అంతేకాదు, తెలంగాణ నుంచి కూడా రవాణా మరింత సులువు కానుంది. ఈ ప్రాజెక్టుతో ప్రాంతీయ అభివృద్ధికి బాటలు పడనున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో మరో హైవే విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే బందరు పోర్టు త్వరలో అందుబాటులోకి రానుండటంతో.. ఆ హైవేను ఆరు వరుసలుగా విస్తరించాలని నిర్ణయించారు. అలాగే బందరు పోర్టుకు వెళ్లే రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయి. నేషనల్ హైవే-65, నేషనల్ హైవే-216 లను పోర్టుకు అనుసంధానం చేస్తారు. దీని కోసం 127 ఎకరాల భూమిని సేకరించనున్నారు.. భూసేకరణపై చర్చించేందుకు జిల్లా మోర్త్ అధికారులు ఢిల్లీ వెళ్లారు.మచిలీపట్నం దగ్గర నేషనల్ హైవే 65, నేషనల్ హైవే-216 రోడ్లు కలిసే చోట ఒక కూడలిని నిర్మించనున్నారు. దీని వల్ల పోర్టుకు వెళ్ళే వాహనాలకు ట్రాఫిక్ సమస్య ఉండదు. వచ్చే ఏడాది అక్టోబరు నాటికి పోర్టు నిర్మాణం పూర్తవుతుంది. ఈ కూడలి (క్రాస్ క్లోవర్ లీఫ్) త్వరగా పూర్తయితే అభివృద్ధికి మరింత ఉపయోగపడుతుంది. మచిలీపట్నం బైపాస్ వంతెన దగ్గర ఈ కూడలిని నాలుగు రింగులతో నిర్మిస్తారు. దీని వల్ల పోర్టుకు వచ్చే వాహనాలు నేరుగా వెళ్ళిపోవచ్చు. ఇతర వాహనాలతో కలిసే అవకాశం ఉండదు. దీని వలన ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. పోర్టు పూర్తయితే ఓడల రాకపోకలు పెరుగుతాయి.. ఈ సమయంలో కూడలి అందుబాటులోకి వస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుందంటున్నారు.ఈ కూడలి (జంక్షన్) నిర్మాణం కోసం మూడు గ్రామాల పరిధిలో భూమిని సేకరించనున్నారు. మొత్తం 127 ఎకరాల భూమిని సేకరిస్తారు. ఎస్ఎన్‌గొల్లపాలెంలో 94 ఎకరాలు, అరిసేపల్లిలో 27 ఎకరాలు, మాచవరంలో 5 ఎకరాల భూమిని సేకరిస్తారు. ఈ మేరకు సర్వే నంబర్లను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. వాటిని మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ (మోర్త్)కు పంపించారు. భూసేకరణ కోసం 3ఏ నోటిఫికేషన్‌ను మరో 15 రోజుల్లో ఇవ్వనున్నారు. ఈ ప్రక్రియకు దాదాపు రూ.600 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు.నేషనల్ హైవే 216 ను విస్తరిస్తే తెలంగాణకు బందరు పోర్టుతో సంబంధం ఏర్పడుతుంది. దీనివల్ల భద్రాచలం, ఖమ్మం నుండి గ్రానైట్ రాయిని పోర్టుకు ఈజీగా పంపవచ్చు. అమరావతి రాఖీఖీ దగ్గర నుంచే ఈ రహదారి వెళ్తుంది కాబట్టి రాజధానికి వెళ్లడం సులువు అవుతుంది. ట్రాఫిక్ సమస్యలు కూడా ఉండవు. నూజివీడు మామిడి పండ్లు, మల్లవల్లి పరిశ్రమల ఉత్పత్తులను తేలికగా రవాణా చేయవచ్చు. ఇది తీర ప్రాంత రహదారి. దీనివల్ల ఆక్వా ఉత్పత్తులను పోర్టుకు ఎగుమతి, దిగుమతి చేయడానికి అవకాశం ఉంటుంది. మొత్తం మీద బందరు పోర్ట్ నిర్మాణంతో హైవే విస్తరణతో పాటుగా అమరావతికి, హైదరాబాద్‌కు కనెక్టివిటీ మరింత పెరుగుతుంది అంటున్నారు. ఈ పనుల్ని త్వరలోనే ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నారు అధికారులు.

# సంపాదకీయం

## ఒడిదుడుకుల అమెరికా- భారత్ సంబంధాలు

రష్యా నుండి చమురు కొనుగోలు చేస్తూ యుక్రెయిన్ యుద్ధానికి ఆజ్యం పోస్తోందనే కుంటిసాకుతో, భారత్ అధిక సుంకాలు విధిస్తూ 'సుంకాల రారాజు'గా నిలిచిందని ఆరోపిస్తూ ప్రతీకారంగా అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 50 శాతం దిగుమతి సుంకాలు విధించడంతో వాణిజ్యంలో తీవ్ర ప్రతిష్టంభన నెలకొంది. ఈ విషయమైయమై బ్రెండెన్ ల్లించ్ నాయకత్వంలో క్రొత్త ఢిల్లీకి వచ్చిన అమెరికా ప్రతినిధి బృందానికి, భారత వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి భారత బృందానికి మధ్య జరిగిన చర్చల్లో పెద్ద పురోగతి కనిపించలేదు. అయితే భారత ప్రధాని నరేంద్రమోడీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయయడం, దృశ్య మాధ్యమాల ద్వారా చర్చలు కొనసాగించి రత్వరలోనే ఒక అంగీకారానికి రావాలని నిర్ణయించడమే ఓ సానుకూల పరిణామంగా భావిస్తున్నారు.భారత్‌కు పత్తి, మొక్కజొన్న, సోయాబీన్ వంటి వ్యవసాయోత్పత్తులు, పాలు, వివిధ రకాల వెన్నలు, పాలపొడి వంటి పాడి ఉత్పత్తులు ఎగుమతి చేయాలని, 146 కోట్ల అతి పెద్ద జనాభా గల మార్కెట్‌ను చేజిక్కించుకోవాలని అమెరికా తహ తహలాడుతోంది. అందుకు సరళమైన సుంకాల తో అనుమతి ఇవ్వాలని దశాబ్దాలుగా మన దేశంపై ఒత్తిడి తెస్తోంది. అయితే 86 శాతం చిన్న, సన్నకారు రైతులు, 8కోట్ల పాడిరైతుల జీవితాలపై దుష్ప్రభావము పడుతుందని భారత ప్రభుత్వం అందుకు అంగీకరించడంలేదు. అదీగాక పాల అధికోత్పత్తికి వాడే దాణాలో కలిపిన ఏంజైములుమ మాంస కృత్తులు అధికంగా ఉండటం, ఆరోగ్యానికి హానికరమని భావించడం, అవి భారత ఆచారాలు, సాంప్రపదాయలు,ఆహార అలవాట్లకు విరుద్ధంగా ఉండటం వల్ల ప్రభుత్వం వాటికి అనుమతించడము లేదు.

దీంతో డాలర్ ప్రభువు ట్రంప్‌కు పట్టరాని ఆగ్రహము కిలిగి భారత్‌ను ఆర్థికంగా దెబ్బతీయడానికి 50 శాతం సుంకాలు విధించడంతో, జౌళీ వస్త్రాలు, రెడీమేడ్ దుస్తులు, వజ్రాలు, స్వర్ణాభరణాలు, టోలు వస్తువులు, పాదరక్షలు, సుగంధ ద్రవ్యాలు రబ్బర్, రొయ్యలు, చేపలు, ఇతర మత్స్య సంపద ఉత్పత్తిలో భాగస్వాములైన లక్షలాది మంది మహిళలు ఇతర శ్రామికుల జీవనోపాధులపై తీవ్ర ప్రభావం పడింది. పనులు, ఆదాయాలు కోల్పోయివారు వీధినపడి ఆక్రోషిస్తున్నారు.రొయ్యల ఎగుమతులలో 80 శాతం, చేపలు, సముద్రఉత్పత్తులో 39 శాతం ఆంధ్రప్రదేశ్ నుండి జరుగుతున్నాయి. ట్రంప్ సుంకాల దెబ్బకు వాటి ఎగుమసతులు ఆగిపోయి 25 వేల కోట్ల నష్టం వాటిల్లిందని ,అంచనా. అమెరికాను మళ్ళీ గొప్ప దేశంగా అభివృద్ధి చేస్తానని, తయారీ రంగంలో మేటిగా నిలుపుతానని, అన్నింటా అమెరికాయే ఫస్ట్ అని నినదిస్తూ, శ్వేత జాతి దురహంకారాన్ని రెచ్చగొట్టి రెండో దఫా అమెరికా అధ్యక్షుడైన ట్రంప్ ఇంటాబయటా పెట్రేగి పోతున్నాడు. భారత్‌పైనే గాక బ్రెజిల్, అర్జెంటీనా, మెక్సికో, కెనడా తదితర దేశాలపై భారీ సుంకాలు విధించి అమెరికా మళ్లీ సామ్రాజ్యవాద పెత్తనాన్ని, ప్రాబల్యాన్ని పెంచడానికి చేస్తున్న యత్నాలు అంతర్జాతీయ వ్యవస్థలను అతలాకుతలం చేస్తున్నాయి. వ్యవసాయోత్పత్తులకు సంబంధించి భారత్ 64.3, దక్షిణ కొరియా 57 శాతం, టర్కీ అన్ని వస్తువులపై 17.3, భారత దేశం సగటున16.2 సుంకాలు విధిస్తున్నాయి. అమెరికాలో సేద్యంపై ఆధారపడి జీవిస్తున్న వారు 2శాతం, యూరోపియన్ దేశాలలో కేవలం 4శాతం కాగా, చైనాలో 22 శాతం మందికి వ్యవసాయమే జీవనాధారం. అమెరికాలో వేల ఎకరాల వ్యవసాయ క్షేత్రాలను కంపెనీలు అత్యాధునిక యంత్రాలు, నూర్పిడి పరికరాలతో చేయడం వల్ల సాగు ఖర్చు తక్కువ. యూరోప్ చైనా తదితర దేశాలలో కూడా యంత్రాల వాడకము వల్ల సాగు ఖర్చు తక్కువ ఉత్పాదకత ఎక్కువ. 2024లో చైనా100 బిలియన్ డాలర్లు, అమెరికా 59 బిలియన్ డాలర్ల వ్యవసాయోత్పత్తులను దిగుమతి చేసుకున్నాయి. అమెరికా భారీగా మొక్కజొన్న, పత్తి వంటి 182.8 బిలియన్ దాలర్లవ్యవసాయోత్పత్తులను ఎగుమతి చేసింది. అమెరికా, చైనా అనుభవాలను భారత ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలి. పంట సీజన్లో యూరియా తదితర ఎరువులను సరఫరా చేయలేనిస్థితి భారత ప్రభుత్వానిది.మన దిగుమతులలో మూడోవంతు వంటనూనెలే. వాటిపై 10 శాతం సుంకం. పత్తిపై సున్నా, పచ్చబఠానీల పై నామమాత్రంగా సుంకాలున్నాయి.అమెరికా కోడికాళ్లపై వాల్ నట్స్ పై 100శాతం, యాపిల్స్ పై 50శాతం, పాలపొడిపై50 శాతం సుంకాలు విధిస్తున్నారు. మనదేశం అతి పెద్ద బియ్యం ఎగుమతిదారు.బియ్యం డదిగుమతిపై 70 శాతం ఉంది. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వందేళ్లు అవుతుంది కనుక అప్పటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని భారత ప్రభుత్వ లక్ష్యానికి చేరాలంటే వివిధ రంగాలలో ఎన్నో మార్పులు తేవాలి. అమెరికా సుంకాలు ఆదేశానికి కూడా నష్టం కలిగిస్తాయని,ద్రవ్యోల్బణం పెరుగుతుందని ఆందోళనలు వక్తమవుతున్నాయి. ప్రధాని మోడీ 2019 సెప్టెంబర్ లో అమెరికాలో పర్యటించి హ్యూస్టన్ లో జరిగిన సభలో ట్రంప్‌తో కర చాలనం చేశారు. ఇతర దేశాల ఆంతరంగిక రాజకీయ వ్యవహారాలలో జోక్యం చేసుకోరాదనే నియమాన్ని పక్కన పెట్టి 'అబ్ కీ బార్ ట్రంప్ సర్కార్ అంటూ ట్రంప్ కు అనుకూ లంగా ప్రచారం చేశారు. అప్పుడు బిడెన్ గెలిచారు. అయినా సుంకాల విషయంలో రెండోసారి అధ్యక్షుడైన ట్రంప్ కరకుగా వ్యవహరిం చడమే గాక అక్కడ పనిచేస్తున్న భారతీయులను ఇబ్బందులకు గురిచేసే నిర్ణయాలెన్నో తీసుకున్నారు. హెచ్1బి వీసాలపై ఎన్నో ఆంక్షలు విధించాడు. భారత్ అమెరికాలలో మితవాద ప్రభుత్వాలే అధికారంలో ఉన్నా ఇప్పుడు ప్రధాని మోడీ దేశ ప్రయోజనాల కోసం గళం వినిపించక తప్పలేదు. నిజానికి ప్రచ్ఛన్న యుద్ధకాలం నుండి భారత అమెరికా సంబంధాలలో ఎన్నో ఒడిదుడుకులు తప్పడం లేదు. అమెరికా పాకిస్తాన్ పాలకులను దువ్వుతూ ఆయుధ,ఆర్థిక సాయం అందిస్తూ వస్తోంది. 1971 లో ఎన్నికయిన షేక్ ముజిబుర్ రహమాన్ కు పాక్ సైనిక పాలకులుఅధికారం అప్పగించకిపోవడం,సైనిక దమన కాండతో ఆగ్రహించిన బంగ్లా ప్రజలు విముక్తి పోరాటాన్ని ప్రారంభించగా భారత్ నైతిక మద్దతు ఇచ్చి ఆయుధ సహాయం చేసింది. లక్షలాదిమంది శరణార్థులకు ఆశ్రయమిచ్చి ఆదుకుంది. అప్పుడు అమెరికా అధ్యక్షుడుగా ఉన్న రిచర్డ్ నిక్సన్ పాక్‌కు మద్దతుగా తమ సప్తమ నౌకా దళాన్ని పంపారు. దీటుగా అప్పటి సోవియట్ యూనియన్ భారత్‌కు మద్దతుగా నిలవడంతో వెనుదిరగక తప్పలేదు. అలా యెన్నో అవాంతరాలు, విభేదాలతో నడిచిన భారత అమెరికా సంబంధాలు 2000సం.లో అప్పటి అధ్యక్షుడు క్లింటన్ భారత్ పర్యటనకు రావడముతో కొత్త మలుపు తిరిగాయి. తర్వాత అధికారములోకి వచ్చిన భారత్‌మెరికా ప్రభుత్వాలు, నేతలు కూడా యధాశక్తి చేసిన కృషితో రెండు దేశాల సంబధాలు ఈ స్థాయికి వచ్చాయి. ఇటీవల భారత దళాలు పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడిచేసి ధ్వంసం చేసినపుడు తన జోక్యంతోనే భారత్ దాడులు ఆపిందని ట్రంప్ పదే పదే కోతలు కోయగా భారత్ ఖండించింది. ఏదేశంతో సంబంధాలైనా ,వాణి జ్యమైనా పరస్పర్సప్రయోజానాల ప్రాతిపదికగానే జరగాలి.ట్రంప్ నిర్ణయాలు అమెరికాకు నష్టం కిలిగిస్తాయని ఆయుధ తదితరపరిశ్రమ వర్గాలు ఆందోళనవ వ్యక్తం చేయటంతో పెంటగన్ సూచనపై కంపెనీలునీలు తమకు అవసరమైన నిపుణులను ఉద్యోగాలలోకి తీసుకోవచ్చు నని మినహాసయింపుఇవ్వడం కొంత ఊరట.భారత్-అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై జరుగుతున్న చర్చ లు త్వరలో ఒక కొలిక్కి రాగలవని ఆశాభా వము వ్యక్తం ఆవుతోంది. మోడీ తన మిత్రుడని, భారత్ గొప్ప దేశమని ట్రంప్ కొత్త రాగం వలపించగా,అమెరికా సహజ మిత్రదేశం అని మోడీ స్పందన. భారత్ తొలి నుండి స్వతంత్ర విదేశాంగ వాణిజ్య విధానాలను అనుసరిస్తోంది.సోవియట్ కుప్పకూలాక ఏకధ్రువ ప్రపంచంగా కొన్నాళ్ళు అమెరికా కు తిరుగులేదని ఊదరగొట్టారు. చైనాలో పుతిన్,మోడీ,షి జిన్ పింగ్ లసమావేశం తర్వాత అమెరికా తత్తరరపడి కొంత తగ్గింది. ప్రాచీన సంస్కృతి,నాగరికత గల భారత్ చైనాలు దగ్గరైతే ఉభయ తారకంగా వుంటుంది చైనాకు మన ఎగుమతులు పెంచాలి. ప్రస్తుతం దిగుమతులే ఎక్కువ. నాయకత్వం మన ప్రజల బహుళ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని దృఢంగా వ్యవరించినపుడే ,మన ఎగుమతులను వివిధ దేశాలకు విస్తరించినపుడే లక్ష లాదిమంది ఉద్యోగ ఉపా ధులను కాపాడగలం. భారత్ అన్ని రంగాలలో రానున్న కాలము లో అభివృద్ధి చెందిన దేశంగా ఎదగ డానికి ఎంతో శ్రమించాల్సివుంది.

# విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ

విద్యార్థుల ప్రప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం. కానీ భావి భారతాన్ని నిర్ణయించ వలసినది యువకులే. ప్రతి దేశ పురోభివృద్ధి లోనూ, ఉద్యమాలలోనూ విద్యార్థులు పాలు పంచుకుంటారు. ఒక్కొక్కసారి ఆవేశం ఎక్కువ కావచ్చు కానీ కల్లాకపటం ఎరగని నిర్మల, సున్నిత మనస్కులు విద్యార్థులు. వారు కూడా సంఘజీ వులే, సంఘంలో భాగస్వాములే, సంఘసేవ వారికీ సామాజిక బాధ్యతగా ఉంది. విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా సంఘసేవ చేసే అవకాశాలను ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. విద్యను ఆర్జించే వయసులోనే యువతీ యువకులలో సేవాభావం, దేశభక్తి, సామాజిక స్పృహ ను కలిగించేందుకు 'జాతీయ సేవా పథకం' (ఎన్ఎస్ఎస్) ప్రారంభమైంది. నిరుపేదల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ, సమాజ సేవ చేసే లక్ష్యంతో జాతిపిత మహాత్మా గాంధీ శత జయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24వ తేదీన ఈ పథకాన్ని దేశ వ్యాప్తంగా మొదలు పెట్టారు. అప్పటి "విశ్వ విద్యాలయాల నిధుల సంఘం" (యూజీసీ) చైర్మన్ రాధాకృష్ణన్ జాతీయ సేవా పథకాన్ని విద్యా సంస్థలలో ప్రారంభించాలని సూచించారు. 1959 జనవరిలో జరిగిన సీఏబీఈ పాలక మండలి ఆయన సూచనకు ఆమోదం తెలిపింది. 1952లో పంచవర్ష ప్రణాళికలో ప్రతిపాదించబడి, 4వ పంచవర్ష ప్రణాళికలో ప్లానింగ్ కమిషనర్ ద్వారా 5కోట్ల రూపాయలను ఎన్ఎస్ఎస్ పథకానికి కేటాయించారు. 1958లో అప్పటి ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ దేశంలోని ముఖ్య మంత్రులకు జాతీయ సేవా పథకాన్ని అమలు చేయాలంటూ లేఖలు రాశారు. ఈ పథకానికి తగిన వ్యూహ రచన చేయాలని కూడా ఆయన కేంద్ర విద్యాశాఖను ఆదేశించారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 37 విశ్వ విద్యాలయాలలో సుమారు 40,000 మంది వాలంటీర్లతో అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి వి.కె.ఆర్.రావు ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 1999 నాటికి ఈ పథకంలో 13,52,000 మంది వాలంటీర్లు ఉన్నారు. 176 విశ్వ విద్యాలయాల పరిధిలో లక్షలాది మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో సేవలందిస్తున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ఎన్ఎస్ఎస్ యూనిట్లను కళాశాల స్థాయిలో ప్రారంభించారు. లక్షలాది మంది వాలంటీర్లు సమాజ సేవలో భాగస్వాములు అవుతున్నారు. ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్ఎస్ఎస్‌లో వలంటీర్లుగా చేరతారు. మొక్కల పెంపకం, పారిశుద్ధ్యం, రక్తదాన శిబిరాలు, అక్షరాస్యత వంటి కార్యక్రమాల్లో విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. సామాజిక కార్యక్రమాల అమలులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఒకనాడు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ఒకవైపు విద్యా వ్యాసంగాన్ని కొనసాగిస్తూనే, మరోవైపు సంఘసేవకు విద్యార్థులను



సమాయాత్త పరచేదే జాతీయ సేవా పథకం. సామాజిక కార్యక్రమాలపై యువతకు తర్ఫీదునివ్వడమే గాక, వారి సేవలను వినియోగించు కోవడం ఎన్ఎస్ఎస్‌లో కనిపిస్తుంది. కళాశాల స్థాయిలో ఎన్ఎస్ఎస్ విభాగాలకు ప్రిన్సిపాల్ పర్యవేక్షకుడిగా, ఒక అధ్యాపకుడు ప్రోగ్రాం అధికారిగా వ్యవహరిస్తారు. సమాజ సేవ పట్ల ఆసక్తి చూపే విద్యార్థులను ఇందులో చేర్చుకుంటూ, ప్రతి వందమంది విద్యార్థులను ఒక యూనిట్‌గా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూంటారు. రెండు విద్యా సంవత్సరాలలో కనీసం 240 గంటలు సంఘసేవలో పాల్గొనేలా కృషి జరుగుతోంది. భావితరాలకు వారసులైన విద్యార్థులు జట్లుగా పనిచేస్తూ ఐక్యతా భావాన్ని పంచుకుంటారు. సమాజంలో విద్యార్థి తన స్థానాన్ని, గమ్యాన్ని నిర్ణయించు కొనేలా చేయడం ఇందులోని ప్రధాన అంశం. విద్యార్థులు చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో సామాజిక సేవలో పాల్గొనేలా చేయడమే జాతీయ సేవా పథకం ప్రధాన ధ్యేయం. కళాశాల ప్రిన్సిపాల్ నిర్ణయించిన ప్రకారం సమీప ప్రదేశాల్లో ఆలయాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాలలో అపరిశుభ్రతను తొలగించడం, మంచినీటి సౌకర్యాల మెరుగుదలకు శ్రమదానం, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ శిబిరాలలో నిర్వహిస్తుంటారు. ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని అక్కడి వసతులను గ్రామస్తుల సహకారంతో మెరుగు పరచేందుకు విద్యార్థులు కృషి చేస్తారు. రక్తదానం, ఉత్సవాలలో స్వచ్ఛంద సేవ, అతివృష్టి, అనావృష్టి, వరదలు, తుఫానులు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు విరాళాలు సేకరించి తగు సహాయ సహకారాలను అందించడం కూడా ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలుగా ఉన్నాయి. అక్షరాస్యతా కార్యక్రమాల అమలులో భాగస్వాములు కావడం, ఆరోగ్య సూత్రాలను బోధించడం, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజలను చైతన్య పరచడం వంటి కార్యక్రమాల్లోనూ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా విశ్వ విద్యాలయాలు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తాయి. ఉద్యోగ నియామకాలు, ఇతర సందర్భాల్లో ఈ సర్టిఫికెట్ లకు విలువ ఉంటుంది. ఆర్మీ, ఎయిర్ ఫోర్సు, మిలటరీ, నర్సింగ్ సర్వీసులలో, పోలీసు, టెలికాం, సమాచార వ్యవస్థ తదితర విభాగాల్లో నియామకాల సందర్భంగా ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్లు ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. 'నా కోసం కాదు, నీ కోసమే..' అనే దీక్షా నినాదంతో- సేవలు అందించడమే ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల లక్ష్యం. యువతలో సామాజిక స్పృహను కల్పిస్తూ, వారిని సేవా భావంతో ముందుకు నడిపించడం నిరంతర కార్యక్రమంగా కొనసాగాలి. ఈ లక్ష్యంతో ఏర్పాటైన జాతీయ సేవా పథకం ఎంతోమంది విద్యార్థులను ఆకర్షిస్తోంది. ఈ పథకంలో చేరిన వారు క్రమశిక్షణ, సామాజిక చైతన్యం కలిగి జీవితంలో ముందుకు రాణించే అవకాశం ఉంది.

# భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తం చేద్దాం!

'హాలీవుడ్' పేరుకు ప్రేరణగా బొంబాయి కేంద్రంగా అంతర్జాత స్థాయి చలనచిత్రాలను నిర్మిస్తున్న హిందీ సినీ పరిశ్రమను "బాలీవుడ్" అని పిలుస్తున్నాం. 1970ల్లో ప్రారంభంపైన బాలీవుడ్ సినీ వైభవం నేడు హాలీవుడ్ దృష్టిని కూడా ఆకర్షించడం, అత్యుత్తమ సినిమాలను తీస్తూ ప్రపంచ సినీ ప్రేక్షకుల మనసులు దోయడం జరుగుతోంది. హిందీ భాష సినిమాల ద్వారా భారతీయ నృత్యాలు, సాంస్కృతిక వారసత్వ సంపద, కళలు, గీతాలు, సంగీత మాధుర్యాలను భారతీయ ప్రేక్షకులకు కాకుండా ప్రపంచ దేశాల ప్రజల మన్ననలు సహితం పొందడం మన బాలీవుడ్ విజయంగా భావించాలి. తెలుగు సినీ పరిశ్రమను "టాలీవుడ్" అని, కేరళ మలయాళ సినీ పరిశ్రమను "మాలీవుడ్" అని, కన్నడ సినీ పరిశ్రమను "సాండల్‌వుడ్" అని, పంజాబీ సినీ పరిశ్రమను "పాలీవుడ్" అని, గుజరాతీ సినీ పరిశ్రమను "డాలీవుడ్" అని, బెంగాలీ/మరాటీ/ఒడియా సినీ పరిశ్రమను "ఓలీవుడ్" అని, అస్సామీ సినీ పరిశ్రమను "జాలీవుడ్" అని, భోజ్‌పురీ సినీ పరిశ్రమను "భోజ్‌వుడ్" అని, తమిళ సినీ పరిశ్రమను "కొలీవుడ్" (చెన్నై, కొడంబాకమ్ పేరుతో) అని, లాహోర్ కేంద్రంగా పాకిస్థానీ సినీ పరిశ్రమను "లాలీవుడ్" అని పిలవడం పరిపాటి అయ్యింది. భారత "జాతీయ సినీ అవార్డుల ప్రదానం", "అంతర్జాతీయ ఫిలిమ్ ఫెస్టివల్" నిర్వహణ, "ఫిలిమ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా" ఏర్పాటు చేయడం లాంటి కార్యక్రమాల నిర్వహణతో బాలీవుడ్ సినీ పరిశ్రమ ఖ్యాతి ప్రపంచవ్యాప్తం కావడం చూస్తున్నాం. మన హిందీ సినిమాలు ప్రపంచ దేశాల్లో కూడా మంచి ఆదరణ పొందడం నేడు సర్వసాధారణం అయ్యింది. బాలీవుడ్ సినిమా ద్వారా మనసులను రంజింపజేసే సుస్వర సంగీతం, ఆకర్షణీయ క్లాసికల్/నాన్- క్లాసికల్ డ్యాన్సులు, మన ఆచార వ్యవహారాలు, భారతీయ జీవనశైలి, మానవీయ విలువలు, చారిత్రక/పౌరాణిక చరిత్రలు, మరిచి పోలేని పాత్రలు ఎన్నో మన బాలీవుడ్ స్థాయిని అంతర్జాతీయ స్థాయికి చేర్చడం జరిగింది. 24 సెప్టెంబర్ 1913 రోజున దాదాసాహెబ్ పాల్కే నిర్మించిన భారత తొలి పూర్తి నిడివి కలిగిన "రాజా హరిశ్చంద్ర" సినిమా విడుదల కావడంతో ఆ అపూర్వ ఘట్టానికి గుర్తుగా ప్రతి ఏట 24 సెప్టెంబర్ రోజున "ప్రపంచ బాలీవుడ్ దినోత్సవం (వరల్డ్ బాలీవుడ్ డే)" పాటించడం 2014 నుంచి ప్రారంభం అయ్యింది. భారతీయ తొలి కలర్ సినిమా "కిషన్ కన్నయ్య" 1937లో విడుదల కావడం ఒక ప్రధాన అంశంగా తీసుకోవాలి. సామాజిక అంశాలతో కూడిన ఫామిలీ డ్రామాల కేంద్రంగా 1940ల్లో భారతీయ సినిమా స్వర్ణ యుగం ప్రారంభం అయ్యింది. ప్రపంచ సినీ



ప్రభావంతో భారతీయ బాలీవుడ్ సినిమా కొత్త పుంతలు తొక్కుతూ, టెక్నాలజీని ఒంటపట్టించుకొని అద్భుతాలు తెరపై చూపిస్తూ బాలీవుడ్ సినీ పరిశ్రమ ఉజ్వలంగా ముందుకు సాగుతోంది. 1990ల తర్వాత పూర్వపు సినీ పరిశ్రమ నూతన రంగురంగుల కాస్ట్యూమ్స్, అద్భుత సంగీత సరాగాలు, ఉద్విగ్నభరిత కథ గమనాలతో "న్యూ బాలీవుడ" రంగులు పూసుకొని దేశ సరిహద్దులను చెరిపివేస్తూ ప్రపంచ మానవాళి ఇంటిలో, వారి మనసుల్లో తిష్ట వేస్తున్నది. నాటి బాలీవుడ్ సినిమాలు షోలే, దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే, ముగల్-ఈ- ఆజామ్, త్రీ-ఈడియట్స్ లాంటి సినిమాలు ప్రపంచ బాక్స్ ఆఫీస్‌లను సహితం బద్దలు కొట్టడం జరిగిపోయింది. బాలీవుడ్ సినిమాల్లో అత్యంత పొడవైన సినిమాగా "ఎల్‌ఓసి కార్గిల్" సినిమా (గంటలు 4.15 నిమిషాలు) నిలిచింది. నేడు ప్రతి ఏట బాలీవుడ్ పరిశ్రమ నుంచి దాదాపు 1,000 సినిమాలు నిర్మితం అవుతున్నాయి. అన్ని భాషల్లో కలిపి భారతీయ సినీ పరిశ్రమ ద్వారా ఏడాదికి 3,000 సినిమాలు విడుదలై దాదాపు 10,000 సినీ థియేటర్లలో ప్రదర్శిస్తాం అవుతున్నాయి. ప్రపంచ బాలీవుడ్ దినోత్సవ వేదికగా మన సినీ పరిశ్రమ కీర్తిని చర్చించుకోవడం, పైరసీ సమస్యను కట్టడి చేయడం, మారుతున్న ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా సినిమాలు తీయడం, డిజిటల్ యుగపు యువత దృష్టిని ఆకట్టుకోవడం లాంటి అంశాలను ప్రచారం చేయడం జరగాలి. వాణిజ్యపరమైన సినిమాలతో పాటు మన పునాదుల ఆధారంగా సంస్కృతి వారసత్వాలు ఉట్టిపడే విధంగా సినిమాలు తీయడం సమాంతరంగా కొనసాగాలి. సినిమా ఒక వినోదం మాత్రమే కాదని, ఆ పరిశ్రమ ద్వారా మన కళలను కాపాడుకోవడం, సంస్కృతులను రేపటి తరానికి పరిచయం చేయడం, ఆ కథల నుంచి స్ఫూర్తిని పొందడం జరగాలి. నేడు ఓటీటీ వేదికలు రావడం, గ్రాఫిక్ టెక్నాలజీ అందుబాటులోకి రావడంతో భారతీయ చలనచిత్ర పరిశ్రమ ఒక అతి పెద్ద ప్రజాదరణ పొందిన పరిశ్రమగా కొనసాగుతున్నది. భిన్న భాషల భారతంలో అనేక సినిమాలు విడుదల అవుతూ మనకు తెలియకుండానే మన సామాజిక జీవన విధానాలను ప్రభావితం చేస్తున్నాయి. నేటి సినిమాలు మన సంస్కృతికి అద్దం పడుతూ, కళలను పోషిస్తూ, కథలతో కట్టిపడేస్తూ, పరిమిత స్థాయిలో పాశ్చాత్య రంగులను పులుముకుంటూ ముందుకు సాగాలని కోరుకుందాం.

# లోక కళ్యాణ మేల మరియు మహిళలకు హెల్త్ క్యాంప్







**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** స్వానిధి డే సమృద్ధి యోజన లో భాగంగా గుంతకల్లు పురపాలక సంఘం నందు లోక కళ్యాణమేల నిర్వహించడం జరిగింది. లోక లోక కళ్యాణ మేల గురించి మున్సిపల్ కమిషనర్ నయుమ్ అహ్మద్ అధ్యక్షత వహించడం జరిగింది.డిస్టిక్ ఆఫీసర్ టిపిఆర్ఓ ఎస్ వి ప్రసన్న బాబు మాట్లాడుతూ పి ఎం స్వామి ది 1.0 యందు నేటి వరకు పెండింగ్లో ఉన్న రుణాలకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడం జరిగింది.అనంతరం టిఎంసి కిరణ్ మాట్లాడుతూ బ్యాంకు వారు రిజెక్ట్ చేసిన అప్లికేషన్ తిరిగి వాటికి ఈ కేవైసీ చేసి బ్యాంక్ కి సబ్మిట్ చేయడం జరిగింది. డిజిటల్ పేమెంట్ ల ద్వారా మాత్రమే లావాదేవీలు జరపాలని చెప్పడం జరిగింది. ప్రస్తుతం వీటితోపాటు పీఎంస్ అనేది 2.0 నేటి నుండి ప్రారం భం కానుంది అని తెలియజే శారు.సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు లోక కళ్యాణ మేలలు నిర్వహించడం జరుగుతుంది.ఈ లోక కళ్యాణ మేళల ద్వారా అర్హులైన వారిని పంపించడం వారికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించే సదుపాయం చేయాలి అని తెలియజేశారు. అలాగే హెూటల్స్ నిర్వహించే వారిని ఎఫ్ ఎస్ ఏ ఐ వారితో అవగాహన నిర్వహించాలి ఈ పథకం డిసెంబర్ 31 -2030 దాకా పొడిగించడం జరిగింది. కావున ప్రతి ఒక్క లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నారు. మొదటి విడత 10 నుండి 15,000 రెండవ విడత 20 నుండి 25 వేలు మూడవ విడత 50 వేల రూపాయలు దాకా రుణాలు ఇచ్చేలా ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలియజే శారు. అనంతరం డాక్టర్ జయవర్ధన్ మాట్లాడుతూ మహిళలకు ఆరోగ్యం పై అవగాహన కలిగించడం జరిగినది.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ భవాని మాట్లాడుతూ లోక కళ్యాణ మేలని లబ్ధిదారులు సరిగా వినియోగించుకొని సరైన సమయంలో చెల్లించి అధికంగా రుణాలు పొంది అభివృద్ధి చెందాలని తెలియజేశారు.టీ పి ఆర్ ఓ మోహన్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి సోలార్ సిస్టం ఉపయో గించి దేశాన్ని సూర్య ఘర్ గా నిర్వహించాలని కోరడం జరిగినది.ఈ కార్యక్రమానికి మహిళా సంఘ సభ్యులు ఆర్పీలు మరియు జిఎన్ఎమ్ నర్సులు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# విశేష ఆదిలక్ష్మి అలంకరణ పూజ

**గుంతకల్లు సెప్టెంబరు 23 (ప్రజా జ్యోతి):** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ఆశ్వయుజ శరన్నవరాత్రులు ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ,ఆలయ ధర్మకర్త తలారి తేజ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు అష్టలక్ష్మి విశేష పూజా కార్యక్రమలు ప్రతినిత్యం ఉదయం 8:30 అమ్మవారికి అభిషేకం అనంతరం ప్రతిరోజు 108 సార్లు శ్రీ సూక్త హెూమం జరుగును,సాయంకాలం 5:30గంటలకు సామూహిక కుంకుమార్చన విశ్వసేన ఆరాధన పుణ్యాహవాచనం రక్షాబంధనం అంకురార్పణ ద్వాదశ హెూమం శ్రీ చక్ర పూజలు ప్రాకారోత్సవం తీర్థ ప్రసాద వితరణ నిర్వహించడం జరుగును,కేశవస్వామి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం నందు విశేష అష్టలక్ష్మి పూజ లు నిర్వహించడం జరుగుతు న్నది హిందువులు జరుపుకునే పండుగలలో ముఖ్యమైన పండుగ విజయదశమి ఒకటి చెడు మీద మంచిని సాధించిన విజయానికి చిహ్నంగా ఈ పండుగను విజయదశమి అని పిలుస్తారు దుర్గాదేవి తొమ్మిది రోజులు మహిషాసుర అనే రాక్షసునిపై యుద్ధం జరిగింది. కాబట్టి నవరాత్రులని పదవ రోజు విజయం లభించింది. కాబట్టి దసరా అంటారు మహా భారతం ప్రకారం పాండవులు వనవాసం ముగిసింది కూడా విజయదశమి రోజు ఆరోజు పాండవులు జమ్మి చెట్టు మీద దాచుకున్న ఆయుధాలను తిరిగి తీసుకున్నారు.ఆ సందర్భాన్ని గుర్తు చేసు కుంటూ విజయదశమి నాడు జమ్మి చెట్టుకు పూజలు చేస్తారు.ఆలయ ధర్మకర్త తలారితేజ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు అష్టలక్ష్మి పూజలు జరుగును ఉదయం అభిషేకం హెూమం అనంతరం తీర్థప్రసాదాలు సాయంకాలం కుంకుమార్చన పల్లకి సేవ నిర్వహించడం జరుగును కాబట్టి భక్తాదులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనవల సిందిగా భక్తులకు తెలిపారు. మంగళవారం మొదటి పూజ ఆదిలక్ష్మి పూజ చాలా అద్భు తంగా జరిగిందని, విజయ దశమి అంటేనే విజయం మనలో మంచి ఆలోచనలే దేవతలు,చెడు ఆలోచనలు రాక్షసులు ఆ చెడు కలిగించే ప్రలోభం నుంచి బయటపడితే అదే విజయదశమి భక్తాదులకు అమ్మవారి ఆశీస్సులు విజయం లభించాలని కోరుకున్నారు.ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఓంశాంతి ప్రసాద్, తలారి నాగరాజు,భవాని, తలారి.గాదిలింగప్ప,కృష్ణవేణి, శ్రీనివాసచక్రవర్తి,పద్మశ్రీ పావని శివరత్న,మురళి,ఆనంద్, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర జానపద కళలు ,సృజనాత్మక అకాడమీ చైర్మెన్ గా వంపూరు గంగులయ్య

- ప్రమాణ స్వీకారం చేయించిన రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్
- కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్

**విజయవాడ ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అశీర్వాదంతో రాష్ట్ర జానపద కళలు , సృజనాత్మక అకాడమీ చైర్మన్ గా వంపూరు గంగులయ్య నియమిస్తూ పార్టీ అధిష్ఠానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బాధ్యతలు చేపట్టే క్రమంలో విజయవాడలో హరిత బెర్మ్ పార్క్ నందు ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అతనితో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి జనసేనపార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాఅధ్యక్షులు జనసేన రాష్ట్రకార్యదర్శి పిసిని చంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన గంగులయ్యకు పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం కందుల దుర్గేష్ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో జానపద ,సాంస్కృతిక కళలు ,సృజనాత్మకతకు పెద్దపీట వేస్తున్నామన్నారు. జానపద కళలు అంతరించిపోతున్న నేపథ్యంలో వాటికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అంతరించిపోతున్న జానపద కళలను మెరుగుపరిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్ తరాలకు జానపద , సాంస్కృతిక కళలను చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ ముఖ్యనాయకులు ఎమ్మెల్యే విశాఖపట్నం జిల్లాఅధ్యక్షులు పంచికర్ల రమేష్ బాబు ఏపి.ఎస్.ఆర్.టి.సి జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, జనసేన పార్టీ రాష్ట్ర





కార్యదర్శి అమిశెట్టి వాసన్న , జేఎస్పీ కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ ఏపి.టి.ఎస్.ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహంతి రమణారావు జనసేన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కమిటీ నాయకులు తాలాబత్తుల పైడిరాజు ఆటో జానీ మత్స పుండరీకం విజయవాడ బీజేపీ నాయకులు ఉమా మహేశ్వర రావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పట్టణంలో ఉన్న రోడ్లను విస్తీర్ణత పెంచాలని.. మరియు వీధి కుక్కల కొరకు శునకశాల ఏర్పాటు చేయాలని:

మున్సిపల్ కమిషనర్ కు సిపిఐ నాయకులు వినతి

**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో ఉన్న ప్రధాన రోడ్లను విస్తీర్ణత పెంచాలని.. మరియు వీధి కుక్కల కొరకు శునకశాల ఏర్పాటు చేయాలని మంగళవారం సిపిఐ నాయకులు మున్సిపల్ కమిషనర్ నయిమ్ అహ్మద్ కు కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ బి. మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్. గోపీనాథ్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ప్రధాన రోడ్ల నందు డివైడర్స్ ను ఏర్పాటు చేసి నందుకు మున్సిపల్ అధికారులకు సిపిఐ పట్టణ సమితి నుండి హర్షం వ్యక్తం చేస్తున్నామని,అదేవిధంగా పట్టణంలో ప్రధానమైన రోడ్లు వెడల్పు చేసి. సౌకర్యవంతంగా ఏర్పాటు చేయడం వలన ప్రమాదాలు జరగకుండా అరికట్ట వచ్చానని అదే విధంగా ప్రజల రద్దీగా ఉండే ప్రాంతాలలో మొబైల్ టాయి లెట్స్ ఏర్పాటు చేయడం. వలన మహిళలు,వృద్ధులకు ఇబ్బందులు లేకుండా చేయ వచ్చని పట్టణంలో మెయిన్ రోడ్ లో ఉన్న డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది కావున వాటిని వెంటనే శుభ్రం చేయిం చాలని. మరీ ముఖ్యంగా పట్టణంలో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉండటం వలన ప్రజలు,పిల్లలు,వృద్ధులు ప్రతి రోజు కుక్కకాటులకు బలి అవుతూ అనారోగ్య పాలవు తున్నారు కావున ఈ సంఘ టనలను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ అధికారులు వెంటనే వీధి కుక్కల కోసం శునకశాలను ఏర్పాటు చేసి పట్టణంలో ఉన్న కుక్కలను శునక శాలకు తొలగించాలని కోరారు.ఈ



కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె. దేవేంద్ర,ఏఐటియుసి మండల కార్యదర్శి జి.ఈశ్వరయ్య, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ విభాగాలపై ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ ఉమా మహేశ్వర్



**బాపట్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ ఐపీఎస్ మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని స్పెషల్ బ్రాంచ్, డిసిఆర్బి, ఎస్సీ ఎస్టీ సెల్, కమ్యూనికేషన్, ఐటీ కోర్, ఫింగర్ ప్రింట్ తదితర విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి మెరుగైన పనితీరు కోసం సూచనలు ఇచ్చారు. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా శుభ్రత కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి బాల మురళీకృష్ణ, ఎస్బి ఇన్స్పెక్టర్ నారాయణ, డిసిఆర్బి సిఐ శ్రీనివాసరావు, పి జి ఆర్ ఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఆర్.ఐ లు మౌలుద్దీన్, శ్రీకాంత్ ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వారి సేవలో పలువురు ప్రముఖులు...



**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** తిరుమల శ్రీవారిని మంగళవారం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు.భారత బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ తో పాటుగా తిరుపతి టాటా క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ప్రశాంత్ పెనుమాదు,ఆయన సోదరుడు ప్రణీత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎడిఫై స్కూల్ అధినేత ప్రణీత్ పెనుమాదు కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకొని తమ మొక్కలు చెల్లించుకున్నారు. రంగనాయకుల మండపంలో వీరికే అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వరద అపాయం నివారణకు కృష్ణానది కరకట్టలపై కలెక్టర్ ప్రత్యేక పర్యటన



**బాపట్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో బలహీనంగా ఉన్న కృష్ణానది కరకట్టలను మంగళవారం విస్తృతంగా పరిశీలించారు. దోనెపూడి చప్టా మీదుగా వరద ప్రవాహం వస్తున్న విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్న కలెక్టర్, ఎవరినీ వెళ్లనివ్వకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే దోనెపూడి, వెల్లటూరు, పెద్దపులివర్రు ప్రాంతాల్లో కరకట్టల పరిస్థితిని గమనించి తక్షణమే ఇసుక, కంకర, గ్రావెల్ తో నింపి బలంగా ఉండేటట్లు చూడాలని ) సూచించారు.వరద విపత్తు వస్తే సహాయక చర్యల కోసం ఫెర్రీ పాయింట్ల వద్ద పడవలు సిద్ధంగా ఉంచాలని చెప్పారు, ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెల్లటూరు ఫెర్రీ వద్ద రెగ్యులేటర్ ఏర్పాటు చేయాలన్న గ్రామస్తుల అభ్యర్థనను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.కలెక్టర్ వెంట ఆర్డీవో రామలక్ష్మి, భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె మండలాల తహసిల్దార్లు, జలవనరులశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగమే స్మార్ట్ రేషన్ కార్డులు:

మండ్ల రామాంజనేయులు



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి)**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన టెక్నాలజీతో అభివృద్ధి చెందుతుందని అందులో భాగమే స్మార్ట్ రేషన్ కార్డు లు కూడా తీసుకురావడం జరిగిందని లక్కిరెడ్డిపల్లి మండల డీలర్ల సంఘ అధ్యక్షుడు, రాష్ట్ర ముదిరాజ్ సాధికార కమిటీ సభ్యులు మండల రామాంజనేయులు పేర్కొన్నారు. లక్కిరెడ్డిపల్లి మండలంలోని కుర్నూతల గొల్లపల్లిలో అర్హులైన లబ్ధిదారులకు రేషన్ స్మార్ట్ కార్డులను కొత్త ఈ పాస్ మిషన్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ... ప్రతి లబ్ధిదారుడు నెల రోజుల్లో ఎప్పుడైనా వారి వీలు సమయంలో రేషన్ డిపోల ద్వారా పొందవచ్చు అన్నారు. 60 సంవత్సరాలు పైబడిన, మరియు వికలాంగులకు, బెడ్ రెస్ట్ తీసుకుంటున్నవారికి, రేషన్ డీలరే ఇంటి వద్దకు రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందనారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ నాయకులు గంగాల శ్రీనివాసులు, మనపాటి నాగరాజు, గంగాల చంద్ర, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో యూరియా సరిపడా నిల్వలు



**బాపట్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో రైతులకు ఎరువుల కొరత లేకుండా యూరియా సరఫరా జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ వెల్లడించారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్కేలు, ప్యాక్స్ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 289.205 మెట్రిక్ టన్నుల యూరియా 2,385 మంది రైతులకు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మరో 171.600 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉండటంతో, రైతులు తక్షణమే సంబంధిత కేంద్రాలకు వెళ్లి పొందవచ్చునని సూచించారు.

# మహిళల సంపూర్ణ ఆరోగ్యమే కూటమి లక్ష్యం

- అతివల ఆరోగ్యానికి రక్షణగా స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ యోజన
- ప్రతీ ఒక్క మహిళా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- పొందూరు ,లక్ష్మింపేట గ్రామాల్లో వైద్య శిబిరాలను ప్రారంభించిన మాజీ ఎంపీపీ కూన ప్రమీల







**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :**మహిళల ఆరోగ్యానికి మరింత భరోసా ఇచ్చేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ యోజన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఆమదాలవలస ఎమ్మెల్యే,రాష్ట్ర పి .యూ.సి చైర్మన్ కూన రవికుమార్ సతీమణి ,పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారం పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి లో సూపరింటెండెంట్ డాక్టర్ పేడాడ సుజాత ఆద్వర్యంలో ,మండలం లక్ష్మీంపేట గ్రామంలో తాడివలస పి. హెచ్ .సి మెడికల్ ఆఫీసర్ కె నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరాల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మహిళలకు వివిధ రకాల రక్త పరీక్షలు ,స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి పలు సూచనలు సలహాలు అందజేశారు.అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కూన ప్రమీల మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ యోజన కార్యక్రమం ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారని వారి ఆరోగ్యం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి వహించదన్నారు. మహిళల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ నెల 17 నుండి ప్రారంభమైన ఈ వైద్య శిబిరాలు అక్టోబర్ 2 వరకు జరగనున్నాయని ,వీటిని ప్రతీ ఒక్క మహిళా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ,నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక,రెండవ ఎంపీటీసీ అనకాపల్లి వాణి , దండా రవికుమార్ , పైడి అరుణ , పంచాయతీ ఈ. ఓ కింతలి మోహన్ బాబు ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్కిరెడ్డిపల్లె బాలసదనం నందు పోషణ మాసోత్సవ కార్యక్రమం



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 23 ( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్ట్ లోని బాలసదనం నందు పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు 8వ రాష్ట్రీయ పోషణ మాసం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు సుపోసిట్ భరత్ సాక్ష్యం భారత్ లో భాగంగా పోషణ మాసోత్సవాలు మంగళవారం జరిగిన పోషకాహార పదార్థాల అవగాహన లో స్థానికంగా లభ్యమయ్యే ఆకుకూరలు, కూరగాయలు, పళ్ళు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరఫరా చేసే బిఎస్ కిట్,బియ్యం, కందిపప్పు, నూనె పాలు,గుడ్లు,బాలామృతం లబ్ధిదారులైన గర్భవతులు బాలింతలు ఏడు నెలలనుండి మూడు సంవత్సరాల పిల్లలు తీసుకోవడం వలన అనీమియా ను నివారించడం జరుగుతుంది తద్వారా పుట్టబోయే శిశువు ఆరోగ్యవంతంగా పుడతారు బాలింతలు కూడా రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యకరంగా ఉండి పిల్లలకు పాలు సమృద్ధిగా ఉంటాయి పిల్లలు కూడా ఆరోగ్యంగా పెరుగుతారు అని ఐసిడిఎస్ నుంచి లభించే ఆహార పదార్థాలు పౌష్టికారంగా ఉంటాయని సిడిపిఓ జహారా బి తెలియజేశారు కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏడు నెలల పైబడిన పిల్లలకు అదనపు ఆహారం అందించాలని సిడిపిఓ సూచించారు కార్యక్రమంలో సూపర్వైజర్స్ రూపా లక్ష్మి, దాద్వి, శారద, శివ సుబ్బమ్మ, అరుణ, సుజాత, హుస్సేన్ అమ్మ, సోనీ అంగన్వాడి వర్కర్లు బాలింతలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు

# 2 కోట్ల పది లక్షలు దొంగతనం కేసు ఛేదించిన నెల్లూరు పోలీసులు,సొమ్ము రికవరి





**సెప్టెంబర్ 23 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి )** డ్రైవర్ గా పనిచేస్తూ యజమాని వద్ద 2 కోట్ల 10 లక్షలు ఎత్తుకెళ్లిన మహేష్ నాయక్ అనే వ్యక్తి నాలుగు సంవత్సరాల నుండి డ్రైవర్ గా నమ్మకంగా పని చేస్తూ, వక్రబుద్దిని ప్రదర్శించిన డ్రైవర్ మహేష్ తన యజమాని వద్ద 2,10,00,000/- దొంగిలించాడు దీనిపై బాధితులు ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితులను అరెస్ట్ చేసిన నెల్లూరు పోలీసులు. అభివృద్ధి చెందిన సాంకేతికత ఆధారంగా ఏ నేరస్తులు తప్పించుకోలేరు. నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలి-యస్.పి. యస్.పి. గారి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలతో సాంకేతికత ఆధారంగా గుర్తించిన పోలీసులు. ఎంతో సూక్ష్మంగా దర్యాప్తు చేసి, చాకచక్యంగా వ్యవహరించి ముద్దాయిని పట్టుకొన్న పోలీసులు కేసు వివరాలు 166/2025, 306, 317(2) ముద్దాయిల వివరములు1.మహేష్ నాయక సోమా నాయక, వయసు 30 సంవత్సరాలు, కులం (నాయక), 1వ వీధి, ప్రభుత్వ పాఠశాల సమీపంలో, హెల్లరే గ్రామం, నంజనగూడ తాలూకా, మైసూరు జిల్లా, కర్ణాటక రాష్ట్రం 2.సన్ననాయక రమేష్, సన్ననాయక, వయసు 27 సంవత్సరాలు, కులం (నాయక) యలచేగెరె గ్రామం, కసబహ???? పోస్టు, నంజనగూడ తాలూకా, మైసూరు జిల్లా, కర్ణాటక రాష్ట్రం 3.బసవరాజ్ భరత్ బసవ రాజు, వయసు 29 సంవత్సరాలు, కులం - కురుమ, హౌస్ నెం.27, అంజనేయ స్వామి ఆలయం సమీపంలో, బలిజాజి, హెర్సగట్ట, బెంగళూరు నగరం, కర్ణాటక రాష్ట్రం.4. సోమా నాయక మధ నాయక, వయసు 60 సంవత్సరాలు, కులం (నాయక), 1వ వీధి, ప్రభుత్వ పాఠశాల సమీపంలో, హెల్లరే గ్రామం, నంజనగూడ తాలూకా, మైసూరు జిల్లా, కర్ణాటక రాష్ట్రం. దొంగలించబడిన సొత్తు: నగదు రూ.2,10,00,000/-స్వాదీన పరచుకున్న సొత్తు వివరాలు:నగదు: రూ.2,06,29,000/-మారుతి షిఫ్ట్ కారు నెం: 1. 18 చీ 39942. ఖూ 03ాచీ 4275 మారుతి సుజుకి ఎర్టిగా కారు నెం: 05ాూ 5610నెల్లూరు జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల, . ఆదేశాల మేరకు, నెల్లూరు టౌన్ సింధు ప్రియ గారు మరియు నెల్లూరు రూరల్ శ్రీనివాస రావు గారి పర్యవేక్షణలో బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ సాంబశివరావు, అశోక్ కుమార్ గారి ఆధ్వర్యం లో బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్ పి. విజయ్ శ్రీనివాస్ మరియు బాలాజీ నగర్ స్టేషన్ సిబ్బంది మరియు సిబ్బందిని రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానంతో బాలాజీ నగర్ పరిధిలో శ్రీ కలికి కోదండ రామి రెడ్డి అనే వ్యాపారస్తుని వద్ద నమ్మకంగా, డ్రైవర్ గా పనిచేస్తూ వారి వద్ద నుండి రూ.2,10,00,000/- లు దొంగలించుకుని వెళ్ళిన కర్నాటక రాష్ట్రానికి చెందిన మహేష్ నాయక్ ను మరియు అతనికి సహాయపడిన అతని తండ్రి సోమా నాయక్ ను కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు జిల్లా, నంజంగుడు తాలుక, హల్లరే గ్రామం నందు అరెస్ట్ చేసి అతని వద్ద నుండి రూ.1,96,29,000/- నగదు మరియు మారుతి షిఫ్ట్ కారు నెం. 3994 ను స్వాదీన పరచుకున్నారు. ఈ కేసులో తేది.18.09.2025 న ముద్దాయి మహేష్ పారిపోవుటకు సహకరించిన ముద్దాయిలు సన్ననాయక రమేష్ మరియు బసవరాజ్ భరత్ లను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.10,00,000/- నగదు మరియు 2 కార్లను స్వాదీన పరచుకున్నారు. అభినందనలు: కేసును చేదించడాన్ని ఎంతో ప్రతిష్టాత్మకగా తీసుకుని, రెండు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చాకచక్యంగా ముద్దాయిలను అరెస్ట్ చేసి ప్రతిభ కనపరచిన నెల్లూరు టౌన్ సింధు ప్రియ గారిని, నెల్లూరు రూరల్ శ్రీనివాస రావు బాలాజీ నగర్ శ్రీ కె. సాంబశివ రావు గారిని, శ్రీ అశోక్ కుమార్ గారిని, శ్రీ పి. విజయ్ శ్రీనివాస్, విశ్వనాథ్ రెడ్డి మరియు వారి సిబ్బంది సుధాకర్, సుబ్రహ్మణ్యం, భాస్కర్, రమేష్, వెంకట రావు -శ్రీ హరి, తిరుపతి, సాయి కిషోర్, సురేష్ మొహమ్మద్ రఫీ, నాగ రాజ, లాజార్ సైబర్ వింగ్ కానిస్టేబుల్స్-కిషోర్ మరియు నవీన్ లను నెల్లూరు జిల్లా యస్.పి. గారు ప్రత్యేకముగా అభినందించారు.

## సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, నెల్లూరు వారి ఆధ్వర్యంలో విక్రమ సింహపురి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ మరియు ఆదిత్య డిగ్రీ కళాశాల వారి సంయుక్త సహకారంతో "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం.




**సెప్టెంబర్ 23 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, నెల్లూరు కార్యాలయం ఆధ్వర్యంలో ఈ రోజు "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నెల్లూరులోని ఆదిత్య డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన ఈ అవగాహన సదస్సులో క్షేత్ర ప్రచార సహాయకులు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ భారత ప్రభుత్వం, నెల్లూరు. పి హరికృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలను పరిశుభ్రతా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించి, "పరిశుభ్రతే సేవ" అనే సందేశాన్ని వ్యాప్తి చేసి ప్రజలలో పరిశుభ్రత పట్ల అవగాహనను పెంచడం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. తదుపరి స్వచ్ఛతా ప్రతిజ్ఞ లో అందరు పాల్గొని వీధులను శుభ్రం చేసి తమ స్వచ్ఛతను చాటారు. ఈ కార్యక్రమంలో వి సురేష్ డి ఐ ఓ, నాగేశ్వరరావు సీఈఓ సెట్నల్, ఏ మహేంద్ర రెడ్డి డి వై ఓ మేరవిద్యార్థినిలు యువ భారత్,డాక్టర్ ఉదయ్ శంకర్ గారు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, డాక్టర్ కె వి సుబ్బారెడ్డి ఎన్ఎస్ఎస్, పి ఓ, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లోక కళ్యాణం మేలా పీఎం స్వా నిధి 2.0 చిరు వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోండి.



**గోపవరం సెప్టెంబర్ 23( ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు బద్వేల్ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద, జరిగిన సమావేశం లో ఈనెల 24వ తేదీ బుధవారం లోక కళ్యాణమేల పిఎం స్వానీ ది 2. 0 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సి ఎం ఎం మెప్మా పి కళ్యాణ్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుంచి పీఎం స్వా నిధి కార్యక్రమాన్ని నిర్వహిస్తూన్నారని, వీధి విక్రయదారులు, చిన్న వ్యాపారస్తుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసేవారని, గతంలో మొదటిసారి పదివేల రూపాయలు, రెండవసారి 20వేల రూపాయలు, మూడవసారి 50వేల రూపాయలు లోన్ సౌకర్యాన్ని కల్పించే వారన్నారు . అయితే ప్రస్తుతం దీనిని పీఎం స్వానీ ది 2. 0 గా మార్చి మొదటిసారి లోన్ 15, 000 రూపాయలు, రెండవసారి 25, 000/- మూడవసారి 50వేల రూపాయలు వీధి విక్రయదారులకు, చిరు వ్యాపారులకు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అధిక వడ్డీల భారం నుంచి చిరు వ్యాపారులను కాపాడుకునేందుకు కోసమే ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకువచ్చింద న్నారు. లోన్ కావలసినవారు ఆధార్ కార్డు బ్యాంకు అకౌంట్, రేషన్ కార్డు, పాస్ ఫోటో సైజ్ ఫోటోలు తీసుకొని వస్తే, లోక కళ్యాణ మేళాలో వారికి లోన్ సౌకర్యాన్ని కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు , అలాగే చిరు వ్యాపారుల కోసం పేటీఎం స్కానర్ సౌకర్యాన్ని కూడా అందజేస్తామన్నారు. 24వ తేదీ ఉదయం 9:30 గంటలకు మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగే సమావేశానికి ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆయన ఆకాంక్షించారు ఈ యొక్క కార్యక్రమానికి బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి వారి ఆధ్వర్యంలో జరుగును.

## అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరిన ప్రజలు

పార్టీ కండువా వేసి స్వాగతం పలికిన డిసిసి అధ్యక్షుడు వై.మధుసూదన్ రెడ్డి



**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షుడు వై. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో గుంతకల్ నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన హాఫిజ్ అబ్దుల్ మాలిక్,డాక్టర్ అక్బర్ సాబ్, రహిమాన్ సాబ్,సున్ని గౌస్ పీరా,జమీల్ సాబ్,కరీం సాబ్, గోపాల్ తదితరులకు శుభాకాం క్షలు తెలిపారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు మాట్లాడు తూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి కు బుద్ధి చెప్పి గద్దె దింపుతూ కాంగ్రెస్ పార్టీలో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా షర్మిల రెడ్డి ని చేసుకునే దిశగా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలో పేతం కోసం కృషి చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే శంకర్,కేకేసి రాష్ట్ర కార్యదర్శి యం.యం.డి.ఇమామ్,జిల్లా ఉపాధ్యక్షులు ఆలం నవాజ్, ఫిరోజ్ ఖాన్,జిల్లా ప్రధాన కార్యదర్శి నబీరసూల్, గుంతకల్లు టౌన్ మాజీ నగర అధ్యక్షులు మహేంద్ర,రామ చంద్ర,జిలాన్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో పురపాలక కమిషనర్ పట్టణంలో తనిఖీలు





**బాపట్ల సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** పట్టణంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ బాపట్ల పురపాలక సంఘ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి మంగళవారం ఉదయం పలు వార్డుల్లో పర్యటించారు.ప్రధాన రహదారులు, అంతర్గత వీధుల్లో చెత్త నిల్వలు లేకుండా శుభ్రత పనులు జరగాలని సిబ్బందిని ఆయన ఆదేశించారు. పాత బస్టాండ్ వద్ద అపరిశుభ్రంగా ఉన్న డంపింగ్ పాయింట్‌ను తక్షణం శుభ్రం చేయించారు. అలాగే కొత్రవారి బజారులో డ్రైనేజీ పూడికతీత పనులను పరిశీలించి, దోమల నివారణ చర్యగా ఆయిల్ బాల్స్ వాడాలని శానిటరీ ఇన్స్పెక్టర్లకు సూచించారు.ఇందిరానగర్ లోతట్టు ప్రాంతాన్ని సందర్శించిన కమిషనర్, రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని తరలించేందుకు మోటార్లు ఏర్పాటు చేయించి దగ్గరుండి పర్యవేక్షించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో యాంటీ లార్వల్ పిచికారి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ ఎస్ ఆర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు సయ్యద్ నజీర్, సి.హెచ్ కరుణా, పురపాలక సంఘ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ ని కలిసిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** మంగళవారం ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లాభీ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు తనయుడు రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ని గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధి మరియు పలు కీలక అంశాలపై నారా లోకేష్ తో చర్చించినట్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు.

# శక్తి ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ యాప్ పై అవగాహన సదస్సు




**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్ కే పి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు పి ఎం . ఉష స్కీం కింద ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో శక్తి ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ యాప్ పై ఒకరోజు అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గుంతకల్లు పట్టణ వన్ టౌన్ సిఐ. శ్రీ మనోహర్ మరియు గుంతకల్లు పట్టణ రెండవ పోలీస్ స్టేషన్ సిఐ. మస్తాన్ ప్రముఖ వ్యక్తులుగా పాల్గొన్నారు. నేటి సమాజం లో ఆడపిల్లలు మరియు మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరిస్తూ వారికి ఈ శక్తి ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ యాప్ యొక్క ప్రాధాన్యతను, మహిళలకు దాని యొక్క అవసరాన్ని గురించి వివరిస్తూ ప్రతి అమ్మాయి మరియు ప్రతి మహిళ తమ మొబైల్ ఫోన్లో ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఆపద సమయంలో పోలీస్ వారికి ఏ విధంగా సమాచా రాన్ని అందించాలో పూసగుచ్చి నట్టుగా సిఐలు మనోహర్, మస్తాన్ వివరించారు. అదే విధంగా శక్తి టీమ్ నుండి పాల్గొన్న ఏఎస్ఐ పద్మావతి ( వన్ టౌన్ ) మరియు కానిస్టేబుల్ మన్నెమ్మ ఈ శక్తి యాప్ యొక్క ప్రాధాన్యతను వివరించి దీనిపై కళాశాల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంటల్ కోఆర్డినేటర్ వాణిశ్రీ మాట్లాడుతూ విద్యార్థినులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. పీఎం ఉషా కోఆర్డినేటర్ మరియు కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ ఈ సమావేశంలో మాట్లాడుతూ ఈ యాప్ ఎంతో ప్రయోజనకరంగాను ఆపద సమయం లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాన్ని మా కళాశాలలో నిర్వహించి పిల్లలకు శక్తి యాప్ పై అవగా హన కల్పించినందుకు ప్రముఖులందరికీ ధన్యవాదా లు తెలుపుతూ దీనిని విద్యార్థిని విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవలసిందిగా మనవి చేస్తూ ఈ కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేసిన ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ వాణిశ్రీ ని మరియు వైస్ ప్రిన్సిపల్ శర్మ ని అభినందించారు. ఈ సమావే శానికి కళాశాలలోని మహిళా అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని సమావే శాన్ని ఎంతో విజయవంతం చేశారు.

# జీఎస్టీ సంస్కరణలతో సామాన్యులకు నెలకు 5 వేల నుంచి 20 వేల వరకు ఆదా.





**సెప్టెంబర్ 23 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో రెండో రోజు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి ప్రచారం- జీఎస్‌టీ 2.0పై ప్రజలకు అవగాహన - ప్రతి దుకాణానికి తిరుగుతూ.. సామాన్యులకు అందే లబ్ధిపై వివరణ- ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని వినతి- కూటమి ప్రభుత్వం ప్రజా పక్షపాత ప్రభుత్వం జీఎస్‌టీ 2.0 సంస్కరణలతో సామాన్యులకు నెలకు 5 వేల నుంచి 20 వేల వరకు ఆదా అవుతుందని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి అన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాలతో మంగళవారం కేతంరెడ్డి వినోద్‌రెడ్డి రెండో రోజు నెల్లూరు సిటీ పరిధిలోని బాలాజీ నగర్ అన్నపూర్ణ అపార్ట్‌మెంట్ ఏరియాలో జీఎస్‌టీ సంస్కరణపై స్థానికులకు, చిరు వ్యాపారులకు అవగాహన కల్పించారు. ప్రతి దుకాణానికి తిరుగుతూ, స్థానికులను పలకరిస్తూ ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్‌టీ సంస్కరణలపై తెలియజేశారు. నిత్యం ఉపయోగించే వస్తువులపై తగ్గిన పన్నులను వివరించారు. దేశవ్యాప్తంగా ఈ అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నా యని వివరించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని జీఎస్‌టీలో సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జీఎస్‌టీ 2.0తో ప్రజలు నిత్యం ఉపయోగించే పప్పు, ఉప్పు, చెప్పులు, చీపురు వంటి అనేక రకాల వస్తువులపై జీరో ట్యాక్స్ చేశారని వెల్లడించారు. ప్రపంచ దేశాల్లో భారత దేశాన్ని అగ్ర పథాన నిలిపేందుకు ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని, త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందన్నారు. అటు ప్రధాని మోదీ సహకారం, ఇటు సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రం ఆర్థికాభివృద్ధి చెందుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలు చేశారని గుర్తు చేశారు. అటు సూపర్ సిక్స్ పథకాలు ఇటు సూపర్ జీఎస్‌టీ ద్వారా ప్రజలకు దసరా ముందే వచ్చిందన్నారు. ఎన్నో ఆశలతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, లోకేష్ గారిని, అటు నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, మంత్రి నారాయణను ప్రజలు గెలిపించిన దానికి కూటమి ప్రభుత్వం ప్రజల ఆశలు నెరవేరుతున్నాయన్నారు. జీఎస్‌టీ తగ్గడం వల్ల ప్రజలపై భారం తగ్గుతుందని వివరించారు. వ్యాపారం మరింత వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గుడి హరిరెడ్డి, టిడిపి కనకేశ్వరరావు, జాన్ డేవిడ్, ఉడాలి సూర్యనారాయణ, కమ్మ పెంచలయ్య చౌదరి, నలిశెట్టి శ్రీనివాసులు, మాధవ్ నాయుడు, షమీమ్, వినయ్, కుక్క ప్రభాకర్, మహిళా నాయకులు జాన్సీ, కుసుమ, భార్గవి, అనుష తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు.



**సెప్టెంబర్ 23 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజా జ్యోతి)** మంగళవారం సాయంత్రం కలెక్టర్ వారి చాంబర్లో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విభిన్న ప్రతిభావంతుల శాఖలకు చెందిన సంక్షేమ హాస్టళ్ల పనితీరు, విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. క్రమం తప్పకుండా కంటి, దంత మొదలైన వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. హాస్టల్ భవనాల మరమ్మతులు, మరుగుదొడ్లు, కిటికీలు, విద్యుత్ మొదలైన కనీస వసతి సౌకర్యాలు తక్షణమే కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్న హాస్టళ్ల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గిరిజనులకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులను పూర్తిస్థాయిలో ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో గిరిజన పిల్లలందరూ విద్యను అభ్యసించేలా ప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖాపరమైన సమస్యలను వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అధికారులందరూ బాధ్యతగా పనిచేసి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత ఆయా శాఖల అధికారులు జిల్లాలో హాస్టళ్ల పురోగతిపై కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి మల్లికార్జున్ రెడ్డి, ఎస్సీ, ఎస్ టి, బిసి, మైనార్టీ , విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖల అధికారులు శోభారాణి, ప్రభావతి, వెంకట లక్ష్మమ్మ, హైఫా, మహమ్మద్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం :

ఊడిగ శ్రీనివాసరావు

స్వస్థనారి స్వశక్తి అభియాన్ కార్యక్రమం

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్న ఊడిగ శ్రీనివాస్

**నమస్తే భారత్, పోడూరు, సెప్టెంబర్ 23** : ప్రజా ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, ప్రజలు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కవిటం సొసైటీ అధ్యక్షుడు ఊడిగ శ్రీనివాసరావు అన్నారు. కవిటంలో సర్పంచి చిట్టిగుళ్ళ పూర్ణిమ అధ్యక్షతన నిర్వహించిన స్వస్తినారి కార్యక్రమం వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్ సీ వైద్యులు సుప్రజ, శ్రీ వాసవి కవిటం ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి సలహాలు సూచనలు అందించారు. కార్యక్రమం లోటీడీపీ నాయకులు మేడపాటి గంగాధర రెడ్డి, బోరాబత్తుల దుర్గాప్రసాద్, గుడిమెట్ల నరేంద్ర రెడ్డి, బిజెపి అధ్యక్షుడు ప్రసాద్ రెడ్డి, జనసేన అధ్యక్షుడు గండేటి సురేష్, పంచాయతీ కార్యదర్శి కె కృష్ణవేణి, టీడీపీ,బిజెపి, జనసేన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు



# శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధి పైఈఓ తో చర్చించిన గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):** మండలం కసాపురం గ్రామంలో వెలిసిన శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయం జిల్లా రాష్ట్రస్థాయిలో ప్రసిద్ధిగాంచినది . ఈ ఆలయానికి ఒక మాస్టర్ ప్లానింగ్ రూపొందించి అభివృద్ధి చేయాలనే ఉద్దేశం తో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి మంగళ వారం ఆలయ ఈవో మరియు కమిటి సభ్యులు తో వాస్తు ప్రకారంగా కోనేరు నిర్మాణం గానీ,సిసి రోడ్లు,డ్రైనేజీలు, క్యూ లైన్ లో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలలో ఉన్న సంబంధిత భూములను పరిశీలించారు. శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయా నికి జిల్లా,రాష్ట్ర మరియు పక్క రాష్ట్రాలకు నుంచి భక్తులు లక్షల్లో తరలి వస్తారని,వారికి కనీస సౌకర్యాలు పార్కింగ్ నిత్య అన్నదానం,కళ్యాణ మండపాలు ఏర్పాట్లు పై చర్చించారు. కచ్చితంగా ఖచ్చితమైన మాస్టర్ ప్లాన్ తో ఆలయ అభివృద్ధి చేయడం లక్ష్యంగా భావిస్తున్నాను అని గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, అభివృద్ధి కమిటీ సభ్యులు, గుంతకల్లు మండల కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదరిక నిర్మూలనే పీ ఫోర్ లక్ష్యం

**– ఆర్థిక అసమానతలు రూపుమాపే దిశగా ప్రభుత్వ చర్యలు**

**– ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు**





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ ఫోర్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో మంగళవారం నాడు అన్ని పంచాయతీల సెక్రటరీలు , గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది ,ఎం. ఓ. టి లు ,టి. ఓ.టి లకు పీ ఫోర్ కార్యక్రమంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 30 తేదీ లోపు యాప్ ఇన్స్టాల్ చేసి బంగారు కుటుంబాన్ని మార్గదర్శికి లింక్ చేయాలని వివరించారు. డేటా ఎంట్రీలో ఎటువంటి తప్పులు లేకుండా మార్గదర్శకుల గుర్తింపులో ఎటువంటి అలసత్వం వహించరాదన్నారు. బంగారు కుటుంబాలను ఆర్థికంగా విద్య ,వైద్య ,మౌలిక సదుపాయాల పరంగా మార్గదర్శకులచే అభివృద్ధికి సహకారం అందించడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమం అట్టడుగులో ఉన్న పేదలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ. ఓ , కానిస్టెన్సీ విజన్ యాక్షన్ టీం కో ఆర్డినేటర్ బి ఉషారాణి ,మాస్టర్ ట్రైనీ సంతోష్ ,గౌరీ బాబు ,పంచాయతీ సెక్రటరీలు ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారు



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పొందూరు మండలం తం డ్యాం పంచాయతీ గూనానపేట ,కిలారి పేట ,శ్రీరామ్ నగర్ కాలనీలలో శరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా రెండవ రోజు అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామ పురోహితులు గన్నవరపు రాంబాబు వేద మంత్రోర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలకు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారు కొలువుదీరిన మండపాలు ఓం శ్రీ మాత్రే నమః,ఓం గాయత్రీ దేవియే నమః అనే నామ స్మరణతో మారుమ్రోగాయి.

## అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

**జ్యోతి ప్రజ్వలన చేసిన కేడీసీసీబీ చైర్మన్ నెట్టెం రఘురాం,ఎమ్మెల్యే వసంత,ఎమ్మెల్యే కొలికేపూడి శ్రీనివాసరావు, అక్కల గాంధీ**





**జి.కొండూరు:(సెప్టెంబర్ 23,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజవర్గం ఇబ్రహీంపట్నం పవిత్రసంగమం వద్ద విజయనర్తనం ఉత్సవాలలో భాగంగా... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత, ఎమ్మెల్యే కొలికేపూడి శ్రీనివాస్ రావు, కేడీసీసీ చైర్మన్ నెట్టెం రఘురాం, జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహన్ రావు (గాంధీ),లు పాల్గొన్నారు. అనంతరం బాల త్రిపుర సుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నే ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. ..ముందుగా అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే దేవి నవరాత్రుల సందర్భంగా దసరా సాంస్కృతిక, ఆధ్యాత్మిక మహోత్సవాలను ఇక్కడ ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు. ఈ సందర్భంగా నే తదితరుల నాయకులు మాట్లాడుతూ,అమ్మవారి దయవల్ల ప్రతి ఒక్కరూ శుభ సంతోషాలతో ఉండాలని వారు కోరారు. శ్రీ కాళికాదేవి అమ్మవారు ఎంతో మహత్యం కలదని అమ్మవారిని దర్శించుకుంటే ఎంతో పుణ్యఫలం దక్కుతుందని అదేవిధంగా కోరుకున్న కోరికలు తీర్చే అమ్మవారుగా ఎంతో ప్రాచుర్యం కలదని అన్నారు. అమ్మవారి దయతో అందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలపై పోలీసుల డ్రోన్ నిఘా:





## జిల్లాలో కోడి పందాలపై రెండు చోట్ల జరిగిన డ్రోన్ ఆపరేషన్లు సక్సెస్

**అన్నమయ్య జిల్లా, సెప్టెంబర్ 23(ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** జిల్లాలో కోడి పందాలను అరికట్టేందుకు పోలీసులు డ్రోన్ కెమెరాలను వినూత్నంగా ఉపయోగిస్తున్నారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, డ్రోన్ కెమెరా నిఘాతో మదనపల్లి, రాయచోటిలో రెండు వేర్వేరు ఆపరేషన్లలో కోడి పందెం రాయుళ్లను పట్టుకున్నారు. మదనపల్లి ఆపరేషన్: మదనపల్లి డీఎస్పీ ఎస్. మహేంద్ర గారి పర్యవేక్షణలో ఈ ఆపరేషన్ జరిగింది. కోళ్లబైలు బాబు కాలనీలో కోడి పందాలు ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు, డ్రోన్ కెమెరా సహాయంతో పందెం రాయుళ్లను గుర్తించారు. ముదివేడు ఎస్ఐ దిలీప్ మరియు పోలీసు సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని, పందెం రాయుళ్లను అరెస్ట్ చేశారు. రాయచోటి ఆపరేషన్: రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అబ్బవరం హరిజనవాడ పంట పొలాల్లో జరుగుతున్న కోడి పందాలను కూడా డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించారు. ఎస్ఐలు జహీర్, బాలకృష్ణ మరియు పోలీసు బృందం ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అప్రమత్తమై, దాడి చేసి కోడి పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల ఈ కొత్త వ్యూహం కోడి పందెం రాయుళ్లకు గట్టి హెచ్చరికగా మారింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై నిఘా కొనసాగుతుందని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

# అన్నమయ్య జిల్లాలో పంచాయతీ పురోగతి సూచిక 2.0 పై వర్క్‌షాప్ నిర్వహణ

**రాయచోటి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా నందు జిల్లా కలెక్టరు వారి కార్యలయములోని, హాల్ నందు పంచాయతీ పురోగతి సూచిక 2.0 మీద జిల్లాలోని అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, డివిజనల్ డెవలప్ మెంట్ అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు ఒకరోజు వర్క్ షాప్ శ్రీ సంయుక్త కలెక్టరు గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఒకరోజు వర్క్ షాప్ నందు 2030నాటికి సుస్తిరాభివృద్ది లక్ష్యాల సాధనను స్థానిక స్థాయిలో సాధించడానికి పంచాయతీ రాజ్ సంస్థల సంస్థాగత సామర్ధ్యాలను పెంపొందించడానికి పంచాయతీల పనితీరు పర్యవేక్షించడానికి పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖ వారు రూపొందించిన పంచాయతీ పురోగతి సూచిక 1.0) పై శిక్షణ నిర్వహించడం జరిగినది.పంచాయతీ పురోగతి సూచిక 2.0( 2.0) సూచిక గ్రామ పంచాయతీలకు అభివృద్ధి పురోగతిని అంచనా వేయడానికి, డేటా ఆధారిత పాలనను ప్రోత్సహించడానికి, పనితీరును ప్రోత్సహించడానికి మరియు స్థానిక ప్రణాళికను జాతీయ స్థాయిలో ఉన్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల తో అనుసంధానం చేయడానికి వ్యూహాత్మక సాధనంగా పనిచేస్తుందని మరియు నిర్మాణాత్మక సంస్థాగత యంత్రాంగం ద్వారా వివిధ వనరులను, భాగస్వాములను ఏకీకృతం చేయుచూ స్థానిక డేటా పాయింట్ల నుండి స్థానిక లక్ష్యాలను నిర్ణయించడానికి మరియు థీమాటిక్ గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందించడానికి పురోగతి సూచిక 2.0 బేస్ లైన్ డేటాను అందిస్తుందని తెలియజేయడం జరిగినది.




# 10,11,12 వ తరగతి విద్యార్థులను వృత్తి విద్యా శిక్షణపరిశ్రమల సందర్శన

**రామాపురం సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం ఏపీ మోడల్ స్కూల్ భాగంగా గౌరవనీయ ప్రధానోపాధ్యాయులు ఎన్. శ్యామల దేవి గారు వృత్తి విద్యా శిక్షకులు ఎస్. అంజ నమ్మ గారి ఆధ్వర్యంలో ప్రత్యేకమైన పరిశ్రమను సందర్శించారు .రాయచోటి మండలం కంసల వీధి మరియు జగదాంబ సెంటర్ నందు గల రామదేవ్ ప్యాన్సీ స్టోర్ మరియు శ్రీ గణేష్ ప్యాన్సీ స్టోర్ నందు పది రోజుల పాటు పిల్లలకు వృత్తి పై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇందులో భాగంగా పిల్లలు వాటిని ఎలా వ్యాపారం చేయాలి. వాటిలో లాభాలు, నష్టాలు, కొనుగోటదారులను ఎలా ఆహ్వానించాలి. అనే అంశం పై అవగహన పొందారు. ఇందులో భాగంగా రెండవ రోజు జిల్లా జిసిడిఓ బి.సుమతి గారు మరియు జిల్లా వృతి విద్యా సమన్వయకర్త లు ఆర్



కమలాకర్ మరియు సి యోగేష్ రెడ్డి గారు సందర్శించారు. ఈ శిక్షణ వలన పిల్లలో కొత్త ్ణనం,ప్రేరణ, భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టత వారి సొంత కాళ్ళ మీద నిలబడే పరిజ్ఞాన్ని పొందగలరని జిసిడిఓ తెలిపారు ఇందుకు సహకరించి



పిల్లలకు పరిజ్ఞాన్ని తెలిపిన సంస్థ యాజమాన్యాన్ని జిసిడిఓ అభినందించారు. భవిష్యత్తు లో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఇలాగే మీరు సహకరించాలని కోరారు


# నూతన విద్య బోధన విధానాలపై శిక్షణ తరగతులు

**బద్వేల్ సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి న్యూస్)** గత రెండు రోజులుగా సోమ,మంగళ వారములలో స్థానిక రత్నం ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు బద్వేల్ పట్టణంలోని నిష్ణాతులైన మేటి ఉపాధ్యాయులచే రత్నం స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు బోధన మెలకువలను పెంపొందించుటకు కాలానుకూలంగా బోధనా పద్ధతులను మెరుగు పరుచుకుంటూ, ఆధునిక విద్యా ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థుల సృజనాత్మక శక్తిని పెంపొందించుటకు మరియు నైతిక విలువలను పెంపొందిస్తూ ,నూతన బోధన విధానాలను వివరిస్తూ శిక్షణ తరగతులను కరస్పాండెంట్ రత్నం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ తరగతులలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎన్నో విలువలతో కూడిన బోధన అంశాలను తెలుసుకున్నామని విద్యావేత్తలు తెలియజేసిన అంశాలను అనుకూలంగా తమ బోధన విధానాన్ని మార్చుకొని విద్యార్థులకు ఉన్నతంగా వారి వారి స్థాయిలను బట్టి బోధన చేయుటకు ఈ శిక్షణ తరగతులు తమకెంతో ఉపయోగపడతాయని తెలియజేశారు కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త సి. వి. నాగేశ్వరావు , మరొక విద్యావేత్త కొలిశెట్టి శివప్రసాద్, ప్రముఖ మోటివేషన ల్ స్పీకర్ శ్రీనివాసులు రెడ్డి మరియు రాధిక స్కూల్ అధినేత విజయభాస్కర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి పలు సూచనలు,సలహాలు ఇచ్చి విద్యార్థుల స్థాయిని బట్టి బోధన చేస్తూ, పరీక్షలు నిర్వహించి, విలువలతో కూడిన విద్యాబోధనను చేయుటకు మంచి మెలుకువలను, పద్ధతులను తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ రత్నం మాట్లాడుతూ ఈ రెండు రోజులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఎంతో



ఉత్సాహంతో ఈ శిక్షణ తరగతులను ఉపయోగించుకున్నారని, రాబోవు కాలంలో విద్యార్థులకు వారి మానసిక స్థితిగతులను బట్టి చక్కటి విద్యా బోధన గావిస్తారని ఆకాంక్షిస్తూ ,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ విద్యావేత్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సరోజమ్మ, జయమ్మ, కల్పన, రాజకుమారి ,బ్యులా, చంద్రకళ, అనూష, జిలాని ,రజియా పార్వతి ,నాగ సుబ్బమ్మ , నాగలక్ష్మి, ప్రసన్న, హరిత తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ బాపట్ల జిల్లా లక్ష్యంగా అధికారులు కృషి చేయాలి:



**బాపట్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు,స్వచ్ఛ్ భారత్‌లో బాపట్ల జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానం సాధించాలని అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్వచ్ఛ భారత్, సచివాలయ సేవలు, డోర్ టు డోర్ చెత్త సేకరణ, తల్లికి వందనం, మనమిత్ర, ఈ-కేవైసీ వంటి అంశాలపై ఆయన సమీక్ష నిర్వహించారు.మున్సిపాలిటీలు అవార్డులు సాధించేలా కమిషనర్లు కృషి చేయాలని, ప్లాస్టిక్ రహిత బాపట్ల జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, అధికారులు, ఎన్జీవోలు భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రతి కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.సచివాలయ సేవలు పెండింగ్ లేకుండా పూర్తి చేసి, ఇంటింటా చెత్త సేకరణను వందశాతం సాధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిపిఓ ప్రభాకర్ రావు, సిపిఓ ఏ.ఎస్. రాజు, డిఎల్డిఓ విజయలక్ష్మి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## దేవలంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఆకస్మికంగా తనిఖీ

### వైద్య అధికారి డాక్టర్ ఎస్. జియాఉల్లా



**అన్నమయ్య జిల్లా, సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా మధుమేహ పరీక్షలు, రక్త పోటు పరీక్షలు, టీ బి శాంపిల్ కలెక్షన్, కిషోర బాలికలకు ఆరోగ్యం పై అవగాహనా కల్పించి నూతన గర్భవతులు గుర్తించడం ,15 సంవత్సరాలనుండి 49 సంవత్సరాల లోపుల ఉన్నటు వంటి మహిళలు కు హీమోగ్లోబిన్ పరీక్షలు చేయడం జరిగింది నోటి, గర్భశంచి, రొమ్ము క్యాన్సర్ పై స్క్రీనింగ్ చేసి అవగాహనా కల్పించడము అయినది వివిధ రకాలుగా వస్తున్న జ్వరాలు పై అవగాహనా కల్పించారు. ఆరోగ్య కార్యకర్తలకు ఎం. ఎల్. హెచ్. పి.లకు .ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమం జరపాలని ఆరోగ్య కార్యకర్తలుయం ల్ హెచ్ పి లకు దిశా నిర్దేశం చేసారు. ఆరోగ్య కార్యకర్తలు డైరీ ఎం ఎఫ్ 2 రిజిస్టరు వారిని అడిగి తెలుసుకుని రిజిస్టర్ లను క్రాస్ చెక్ చేశారు. వర్షాకాలం కనుక జూన్ మాసం నుండి డిసెంబర్ వరకు మలేరియా చీకున్ గునియా లాంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకొనాలని తెలిపారు. వెక్టార్ కంట్రోల్ మరియు ఫ్రైడే డ్రైడేలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ల్యాబ్ రికార్డ్స్ పరిశీలించారు.వారి వెంట సబ్ యూనిట్ ఆఫీసర్ జి జయరామయ్య.యం పి హెచ్ ఈ ఓ న్ దేవధానం హెల్త్ సూపర్ వైజర్ మహ్మద్ బాషా. మణి. సరళదేవి వై రాజేంద్ర ప్రసాద్ ఆరోగ్య కార్యకర్తలుఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచిని పెంచడమే పర్వదినాల లక్ష్యం పరస. రాధాకృష్ణ




**తాళ్లపూడి,సెప్టెంబర్23,ప్రజాజ్యోతి న్యూస్** సమాజంలో మంచిని పెంచ డమే పర్వదినాల లక్ష్య మని టిటిడిహిం దూధర్మప్రచర పరిషత్ పురాణ ఉప న్యాసకులు బ్రహ్మశ్రీ పరస.రాధా కృష్ణపేర్కొన్నారు.అన్నదేవరపేట వేగుల మ్మ ఆలయంలో జరుగు తున్న దేవీ నవరాత్రి ఉత్స వాలలో న వ దుర్గల మహత్యాన్ని పరస రాధాకృష్ణవివరించారు.జగన్మాత దయను పొందినవారి కి అన్నీ లభి స్తాయని ఏ లోటు రాదని పరస పేర్కొన్నారు.దుష్ట శి క్షణ కోసం అమ్మవారు అవత రించిన దేవీ భాగ వత విశేషాల ను భక్తివలన కలి గే ప్రయోజనా లను అనేక ఉదాహ రణలతో వివరించారు. ప్రవచనం అనం తరం కమిటీ సభ్యులు రాధా కృష్ణను అమ్మవారి శేషవస్త్రంతో సత్కరించారు

## బాపట్ల ఆర్డీవో గ్లోరియా పుట్టినరోజు: అధికారులు, ప్రజలు, జర్నలిస్టులు శుభాకాంక్షలు తెలిపారు



**బాపట్ల సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతిజిల్లా ప్రతినిధి )**మంగళవారం బాపట్ల జిల్లాకు చెందిన రెవెన్యూ అధికారి (ఆర్డీవో) గ్లోరియా పుట్టినరోజు సందర్భంగా అధికారులు, స్థానిక ప్రజలు, జర్నలిస్టులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులు గ్లోరియాకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, వారి వినయపూర్వక, సహృదయ వ్యక్తిత్వాన్ని ప్రశంసించారు. ప్రజలు కూడా వ్యక్తిగతంగా ముందుకు వచ్చి శుభాకాంక్షలు అందజేస్తూ, ఆమె సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టులు తమ తరపున సానుభూతితో పలు పత్రికా మరియు మీడియా కార్యకలాపాల ద్వారా గ్లోరియాకు శుభాకాంక్షలు తెలిపారు.ఆర్డీవో గ్లోరియా ఈ సందర్భంగా అందరికి ధన్యవాదాలు తెలిపారు. ఆమె ప్రజలతో సాన్నిహిత్యంగా, సంతృప్తికరమైన విధంగా వ్యవహరించడం స్థానికంగా ఎంతో ఆదరణ పొందింది. మంగళవారం అన్ని వర్గాల ప్రజల

# దీపం పథకం సబ్సిడీ జమ సమస్యలపై సమీక్షా సమావేశం



**రాయచోటి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న దీపం పథకం యెక్క రెండో విడత (ఏప్రిల్ జూలై) కు సంబంధించి, సబ్సిడీ అమౌంట్ లబ్ధిదారుల ఖాతాలలో జమ కాని అంశంపై, అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ గారి అధ్యక్షతన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు మరియు లీడ్ బ్యాంకు మేనేజర్, అన్నమయ్య జిల్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా, సబ్సిడీ అమౌంట్ జమ కాకపోయిన కేసుల జాబితాను పరిశీలించగా, అధిక సంఖ్యలో కేసులు నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తో ఆధార్ నంబర్ అనుసంధానం కాకపోవడం వల్ల ఏర్పడినవిగా గుర్తించారు. అంతేకాక, ఆధార్ నంబర్ ఇనాక్టివ్ అయినవీ, ఆధార్ నంబర్ బ్యాంక్ ఖాతాతో లింక్ కానివి కూడా ఉండడం వల్ల సబ్సిడీ జమ కాకపోయినట్లు తెలిపారు.అలాగే, లబ్ధిదారుల వద్ద రెండు లేదా అంతకన్నా ఎక్కువ బ్యాంక్ ఖాతాలు ఉండటంతో, లో ప్రాథమిక ఖాతా నిర్దేశం లేకపోవడం వల్ల సబ్సిడీ జమ కాకపోతున్నట్లు జాయింట్ కలెక్టర్ గారు తెలిపారు. ఈ నేపథ్యంలో, లీడ్ బ్యాంక్ మేనేజర్ కు, ఈ అంశంపై నిశిత పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కావున జిల్లా లోని ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు తమ ఏజెన్సీ పరిధిలోని సబ్సిడీ అమౌంటు జమ కానటువంటి లబ్ధిదారుల వివరాలను సేకరించి, ఒక ప్రత్యేక డ్రైవ్ ద్వారా సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్న ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా లీడ్ బ్యాంకు మేనేజర్, అన్నమయ్య జిల్లా వారిని, తో ఆధార్ అనుసంధానం ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

# కార్మికుల 8గం పని 13 గంటలు పంచిన కుటమి.

**అసెంబ్లీలో పెట్టిన బిల్లు వెంటనే ఉప సంహారించుకోవాలి. సీఐటీయూ.**




**పోదూరు, సెప్టెంబర్ 23,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పారిశ్రామికవేత్తలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 13 గంటలకు పెంచుతూ అసెంబ్లీలో పెట్టిన బిల్లును తక్షణమే విరమించుకోవాలని సిఐటియు మండల కన్వీనర్ బండి రంగారావు అన్నారు. సోమవారం స్థానిక కచేరి సెంటర్లో 13 గంటల పని దినాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల విధానాలను నూటికి నూరు శాతం సమర్థిస్తూ కార్మిక వర్గానికి తీవ్ర ద్రోహం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మికులను బానిసలుగా చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీనిలో భాగంగానే మన రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కార్మికులు రోజుకు 8 గంటల మాత్రమే పనిచేసే నిబంధనను 13 గంటలు పని చేయాలని బిల్లును ప్రవేశ పెట్టడం ధర్మార్గపు చర్య అని అన్నారు. దీనివల్ల కార్మికులు జీవన ప్రమాణం తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని దినాన్ని ఆరు గంటలకు తగ్గించాలని అనేక చోట్ల పోరాటాలు జరుగుతున్నాయని దీనికి భిన్నంగా 13 గంటలకు పెంచడం ఎవరి ప్రయోజనం కోసం పెంచారని కుటవి ప్రభుత్వం తెలియజేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కో కన్వీనర్ నేలపాటి విజయలక్ష్మి, నాయకులు తలుపురి బుల్లబ్బాయి, కుసుమ జయరాజు, పి మోహన్ రావు, రొక్కాల దేవాదానం, దేవా బత్తుల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు ఎమ్మెల్యే ఆదేశంలో అన్నవరం జడ్పీ హైస్కూల్లో మెడికల్ క్యాంప్






**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** గౌరవనీయులు ప్రత్తిపాడు శాసనసభ్యులు శ్రీమతి వరపుల సత్యప్రభా రాజా ఆదేశాల మేరకు ఈరోజు అన్నవరం జడ్పీ హైస్కూల్లో మెడికల్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ క్యాంప్లో రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో స్వస్తినారి పథకం అమలు చేయబడింది. ఈ కార్యక్రమం ప్రధాని మోడీ జన్మదిన పురస్కారంగా చేపట్టబడింది.క్యాంప్లో ముఖ్యంగా గ్రామ వారీగా ప్రజలకు అవగాహన కల్పించడానికి సదస్సులుగా ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు ప్రాంతంలోని కోటమ నాయకులు బొమ్మిడి సత్తిబాబు, మద్దు వీరబాబు, రాజాల చిట్టిబాబు, పలివెల సతీష్, రాయవరం శీను, కృష్ణగారు, జనసేన నాయకులు తుమ్మల సత్యనారాయణ వీరబాబు, పంచాయతీ సెక్రెటరీ చక్రవర్తి పాల్గొన్నారు.క్యాంప్ ద్వారా స్థానిక ప్రజలకు మెడికల్ సేవలు అందించడం, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యం గా చెప్పబడింది.

# కూటమి ప్రభుత్వం లో అప్పులు తప్ప, అభివృద్ధి శూన్యం.

**వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు.**

**పోదూరు, సెప్టెంబర్23,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గరనుండి అప్పులు తప్ప అభివృద్ధి సూన్యం అని వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లో మంగళవారం వారం కూటమి ప్రభుత్వం తీరు పై అయన ఒక ప్రకటన లో ద్వాజమేత్తారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019-2024 లలో గల ఐదు సంవత్సరాలలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా ఆ ఐదు సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వం చేసిన అప్పు 3,70,897 కోట్లు రూపాయలు మాత్రమే నని ఈ 3,70,897 కోట్లు లలో పథకాలు రూపంలో నేరుగా డీపీటీ ద్వారా లబ్ది దారుల అకౌంట్లలో వేసిందన్నారు. 2,54,894 కోట్లు అయితే వెల్ ఫేర్ పథకాలకు 1,70,873 కోట్లు ఖర్చు చేసారన్నారు.అలాగే,ఆ 2019-2024 కాలంలో రెండు సంవత్సరాలు కరోనా గల కష్ట కాలంలో కూడా రాష్ట్ర ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధతో ఆ కరోనా మన దరి చేరకుండా చేసిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారని కొనియాడారు.అంతే కాకుండా ఆ ఐదు సంవత్సరాలలో పేద విద్యార్థులు వైద్య చదువులు చదివేందుకే ఒకేసారి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను తలపెట్టడమే కాకుండా భవిష్యత్తు దృష్టి లో పెట్టుకుని ఎన్నో ఎన్నెన్నో ప్రజా పయోగకరమైన శాశ్వత ప్రభుత్వ ప్రాజెక్టులు గల కట్టడాలను నిర్మించారన్నారు . ఆ కట్టడాలన్నీ కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నాయని మరి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పాడిన కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చి 15 నెలలోనే రూ. 2 లక్షల 10 వేలు కోట్లు అప్పులు చేసారని ద్వాజమెత్తారు. మరి ఈ అప్పులతో ఇంతవరకు రాష్ట్రంలో ఏ అభివృద్ధి కనిపించడం లేదుకదా చూస్తుంటే ఈ కూటమి ప్రభుత్వం లో కరెంట్ చార్జీలు పెంచారు, గత ప్రభుత్వం లో కంటే లిక్కర్ పైన ఆదాయం పెరిగిందన్నారు.గత వైయస్సార్



కాంగ్రెసు పార్టీ అధికారంలో కంటే ఈ కూటమి ప్రభుత్వం లో ఆదాయం పెరిగిందని అప్పులు పెరిగేయన్నారు. మొత్తం గా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా ఇచ్చినన్ని సంక్షేమ పథకాలను కూటమి ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు.చేసిన ఈ అప్పులతో కూటమి ప్రభుత్వం ఏమి చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.

## డీఐజీ కోయా ప్రవీణ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన అన్నమయ్య జిల్లా ఎస్పీ




**అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ శ్రీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ గారిని, కర్నూలు డీఐజీ గారి కార్యాలయంలో, అన్నమయ్య జిల్లా నూతన ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మర్యాద పూర్వకంగా పుష్పగుచ్ఛంతో కలిశారు.ఈ సందర్భంలో జిల్లా పోలీసు కార్యకలాపాలు, ప్రజా భద్రతా చర్యలు, నేర నియంత్రణ పట్ల అనుసరిస్తున్న వ్యూహాలపై విశదంగా చర్చ జరిగింది.డీఐజీ గారు మాట్లాడుతూ.. ప్రజా భద్రత ప్రథమ కర్తవ్యమని ప్రతి పోలీసు అధికారి గుర్తుంచుకోవాలి. బాధితులకు వేగవంతమైన న్యాయం అందించడం ద్వారా పోలీసులు ప్రజల విశ్వాసాన్ని మరింతగా పొందగలరు. విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేస్తూ ప్రజలకు భద్రతా భరోసా కల్పించాలి. నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల దాకా పోలీసులు ప్రజలకు చేరువ కావడం అత్యంత అవసరం అని ప్రత్యేకంగా పేర్కొన్నారు.డీఐజీ గారి సూచనలను అమలు చేస్తూ, జిల్లాలో ప్రజలకు మరింత చేరువైన పోలీసింగ్ అందించడానికి కృషి చేస్తామని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్,.

## సింగల్ విండ్ ప్రెసిడెంట్ గాలివీటి సురేంద్రారెడ్డి గారి ఆధ్వర్యంలో రేషన్ స్మార్ట్ కార్డు లు పంపిణీ



**రామాపురం సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం చిట్లూరు గ్రామంచెన్నికాయ వాండ్లపల్లి లోని రేషన్ స్మార్ట్ కార్డులను అర్హులందరికీ పంపిణీ చేసిన సింగిల్ విండో ప్రెసిడెంట్ సురేంద్రారెడ్డి గారు మరియు గ్రామ టిడిపి నాయకులు నాగిరెడ్డి దేవదర్శన్ నేరుసుపల్లి సహదేవ రెడ్డి రామకృష్ణ గౌడ్ ఐ టి డి పి గణేష్ పుల్లగూర ప్రభాకర్ డీలర్ లక్ష్మయ్య, తదితరులు. పాల్గొన్నారు.

## గాలివీటి వారి వివాహ వేడుకలలో పాల్గొన్న మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** రాయచోటి పట్టణంలోని సుధా కన్వెన్షన్ సెంటర్ నందు జరిగిన గాలివీటి వారి వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి సోదరుడు టీడీపీ యువ నాయకులు డాక్టర్ శ్రీ "మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి" గారు ఈ కార్యక్రమం లో పలువురు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ముద్రగడ పద్మనాభం ని కలిసిన దాడిశెట్టి రాజా



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** మాజీ మంత్రి, వైసీపీ పిఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభంని కిర్లంపూడిలో మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా కలిశారు. ఈ సందర్భంగా, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు కూడా స్వాగతం పలికారు.దాడిశెట్టి రాజా ముద్రగడ ఆరోగ్య పరిస్థితిని వివరంగా తెలుసుకున్నారు. ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రాజకీయాల్లో ఉత్సాహంగా ముందుకు వచ్చి, రాష్ట్రంలో వైసీపీని అధికారంలోకి తీసుకురావాలని వ్యక్తంగా అభిప్రాయపడ్డారు.

## పెద్ద మల్లపాపురంలో డ్రైనేజ్ పనులు:

ఎంపీపీ పర్వత రాజబాబు పరిశీలన"



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** శంఖవరం మండలం పెద్ద మల్లపాపురం గ్రామంలో పంచాయతీ నిధులతో జరుగుతున్న డ్రైనేజ్ పనులను కొబ్బరికాయ కొట్టి పరిశీలించిన శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు గారు కాంట్రాక్టర్‌ను పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెంచు బాబు మాజీ సర్పంచ్ పసగడుగుల నాగేశ్వరావు కూతుర్తి నాగేశ్వరావు వెల్దుర్తి రాజు భరత్ , సుబ్రమణ్యం కొత్త సత్యనారాయణ మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.మాజీ, ప్రస్తుత నాయకుల సమన్వయం వలన డ్రైనేజ్ పనులు సమయానికి పూర్తిగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది.

# ఆయుర్వేద వైద్య విధానంపై అవగాహన సదస్సు.






**పోడూరు, సెప్టెంబర్ 23,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ అటానమస్ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్య విధానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయుర్వేదం ప్రజల కోసం, ప్రపంచం కోసం" అనే ప్రధాన అంశంపై ఈ కార్యక్రమాన్ని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డా. వి. యామిని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి అధ్యాపకులు, విద్యార్థులు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆయుర్వేదం భారతీయ ప్రాచీన వైద్య విధానం మాత్రమే కాకుండా, ప్రకృతిని కాపాడే సమగ్ర జీవన విధానమని అన్నారు.సమావేశంలో విద్యార్థుల కోసం క్విజ్ పోటీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ఆయుర్వేద మూలికల ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలు యువతలో ఆయుర్వేదంపై అవగాహన పెంపొందించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో కూడా సహకరిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ, జంతుశాస్త్ర విభాగాధిపతి డా. ఏం రామకృష్ణ, తెలుగు విభాగాధిపతి డా బూసి వెంకటస్వామి, వృక్షశాస్త్ర అధ్యాపకులు పి శ్రీనివాసరావు, వి శిరీష, గణిత శాస్త్ర అధ్యాపకులు కె. శివకృష్ణ, భౌతికశాస్త్ర అధ్యాపకులు బి రమేష్ కుమార్, రసాయన శాస్త్ర అధ్యాపకులు ఎ వంశీ సుబ్బరాయన్, ఆంగ్ల శాస్త్ర అధ్యాపకులు జి. డి. శ్రీనివాస్, హిస్టరీ అధ్యాపకులు కె పార్థసారథి, జంతుశాస్త్ర అధ్యాపకులు కుమారి పి జోష్న. హెప్సీబా రాణి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాపట్లలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం కోసం వైఎస్ఆర్ పార్టీ డిమాండ్



**బాపట్ల సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** బాపట్లలో నిర్మించబడిన మెడికల్ కళాశాలను ప్రభుత్వం నేరుగా నిర్మించాలి అని వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి డిమాండ్ చేశారు. రథం బజార్ లో ఉన్న వైఎస్ఆర్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు పాల్గొని.ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ మెడికల్ కళాశాల రావడం వలన బాపట్ల అభివృద్ధి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. ప్రస్తుతానికి ఏరియా వైద్యశాలలో 2019 వరకు వంద ఓపీలు మాత్రమే ఉండేవని, వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడంతో రోజుకు 400 ఓపీలు వస్తున్నాయని, 500 పడకల ఆసుపత్రి ఏర్పడితే అభివృద్ధి మరింత గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు పి పి పి వలన పేద ప్రజలకు వైద్యం అందడం కష్టమవుతున్నందుకు ఆందోళన వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా, ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం కోసం పోరాడతామని ఈ సందర్భంగా నారాయణరెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, వైఎస్ఆర్ పార్టీ మండల అధ్యక్షులు కొండల రెడ్డి, ఇనగలూరి మాల్యాద్రి, జోగి రాజా, యువజన నాయకుడు సిహెచ్ చెంచయ్య చల్ల రామయ్య పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా వేళ దడ పుట్టిస్తున్న వరుణుడు



**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాలను దసరా వేళ మరింత దడ పుట్టించడానికి వరుణుడు రెడీ అవుతున్నాడు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ఏపీ, తెలంగాణ జనాలను బెంబేలెత్తిస్తోంది. కొద్దిరోజులుగా తెలుగు రాష్ట్రాలను వర్షాలు వణికిస్తున్నాయి. ఇప్పుడు మరింత తీవ్రం అవుతున్నట్టు వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన శక్తిమంతమైన అల్పపీడన పరిస్థితులు కారణంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తారంగా, కొన్ని చోట్ల అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత్ వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ప్రస్తుతం బంగాళాతంలో బలపడుతున్న అల్పపీడనం కారణంగా ఏపీ తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని ఐఎండీ స్పష్టం చేసింది. అధికారులు, రైతులు, సాధారణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేక బులెటిన్ జారీ చేసింది. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాలకు పిడుగుపాటు హెచ్చరికలతోపాటు రెడ్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేసింది. అల్పపీడనం ప్రభావం అత్యధికగా ఉండే ఉత్తరాంధ్ర జిల్లాలకు అత్యంత తీవ్రమైన రెడ్ అలర్ట్ ప్రకటించింది.

### రెడ్ అలర్ట్ జిల్లాలు ఇవే

రాగల కొన్ని గంటల్లో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం అల్లూరి, విశాఖ, జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ప్రజలకు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించింది.

### ఆరెంజ్ అల్ట్, మోస్తారు వర్షాలు

అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన మోస్తారు వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ తెలిపారు. ఈ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. మోస్తారు వర్షాలు కురిసినప్పటికీ పిడుగులు పడే ప్రమాదం ఉందని రైతులు, ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎన్టీఆర్, ఏలూరు, తిరుపతి, నెల్లూరు, నంద్యాల జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు పడే అవకాశం ఉన్నట్టు పేర్కొంటున్నారు అధికారులు, ఈ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.వర్షాలతోపాటు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. ప్రజలు హోర్డింగ్స్ కింద, చెట్ల కింద,పాడుబడిన భవనాల కింద ఉండొద్దని హెచ్చరించింది.


### తెలంగాణలో అతి భారీ వర్షాలు

తెలంగాణలో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఉరుములు, మెరుపు?, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడతాయని హెచ్చరికలు జారీ చేసింది. రాగల మూడు రోజుల రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రత్యేక హెచ్చరికలు జారీ చేసింది. వాతావరణశాఖ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, సూర్యపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. హైదరాబాద్‌లో కూడా వానలు దంచికొట్టాయి. మంగళవారం నాడు ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని వివరించింది. ఈ వర్షాల కారణంగా కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

### వర్షాలతో అతలాకుతలం

తెలంగాణలో ఇప్పటికే కురిసిన వర్షాల కారణంగా సాధారణ జనజీవనం తీవ్రంగా ప్రభావితమైంది. రహదారులపై నీరు నిలిచిపోయింది. వాహనదారులు ఇబ్బంది పడ్డారు. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. సోమవారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. ముఖ్యంగా యాదాద్రి భువనగిరి, మెదక్, జనగాం,హైదరాబాద్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షపాతం నమోదైంది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరులో 16 సెంటీమీటర్‌ల వర్షం నమోదైంది. ఈ రికార్డులే వాతావరణ తీవ్రతను రాబోయే రోజుల్లో ఎదురుకాబోయే సవాళ్లను స్పష్టంగా తెలియజేస్తున్నాయి.మరో అల్పపీడనం ఈ నెల 25న తూర్పు మధ్య, దానిని ఆనుకొని ఉన్న ఉత్తర బంగాళాఖాత ప్రాంతంలో ఏర్పడే ఛాన్స్ ఉంది. ఈ అల్పపీడనం అక్కడితో ఆగకుండా మరింత బలపడి 26 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ బలపడిన వాయుగుండం పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ ఈ నెల 27న దక్షిణ ఒడిసా, ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరం దాటే ఛాన్స్ ఉంది. ఇలా తీరం దాటే క్రమంలో తీరప్రాంత జిల్లాల్లో రెడ్ అలర్ట్ జారీ చేసేందుకు అవకాశం ఉందని పేర్కొంది.

## శ్రీ మహాగౌరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**గుంతకల్లు సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి):**శ్రీ దసరా శరన్నవరాత్రిలో భాగంగా గుంతకల్లు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో రెండవరోజు అమ్మవారిని శ్రీ మహాగౌరీ దేవి అలంకరణ చేసి ఉదయం ఏడు గంటల 30 నిమిషాలకు గణపతి పూజ 8 గం" ఆవాహిత దేవతా పూజలు సుందరకాండ -దేవి భాగవతం- శ్రీ లక్ష్మీనారాయణ హృదయ పారాయణములు శ్రీ చక్ర పూజాదులు,మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం. బిల్వార్చన సూర్య నమస్కార ములు చేశారు,మధ్యాహ్నం 12-30 ని"లకు మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.సాయంకాలం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సాయంత్రం 6:30నీ" నుండి 8 గం" వరకు శ్రీ వాసవి ఆర్యవైశ్య మహిళా మండలి గుంతకల్లు వారిచే ప్రదర్శనలు రాత్రి 8:15 నిమిషాలకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు, నాయకులు మరియు ప్రజలు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## నూతన ఎస్పీని కలిసిన మాజీ టీడీపీ పట్టణ అధ్యక్షులు కొంకుల రాంబాబు



**బద్వేల్ సెప్టెంబర్,23( ప్రజా జ్యోతి న్యూస్ )** కడప జిల్లా నూతన ఎస్పీగా నియమితులైన నచికేత్ విశ్వనాథ్ గారిని ఆయన కార్యాలయంలో మంగళవారం నాడు టిడిపి సీనియర్ నాయకులు మాజీ బద్వేల్ పట్టణ అధ్యక్షులు కొంకుల రాంబాబు గారు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## బొప్పాయి ఎగుమతి ధర కిలో 7 రూపాయలుగా నిర్ణయం

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**రైల్వే కోడూరు, సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** సెప్టెంబర్ 24వ తారీఖున బొప్పాయి ఎగుమతి ధర కిలో 07 రూపాయలుగా నిర్ణయించబడిందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎవరైనా ట్రేడర్లు తక్కువ ధరకు అమ్మితే వారిపై ఫిర్యాదు చేసేందుకు కంట్రోల్ రూమ్ను (9573990331, 9030315951) సంప్రదించవచ్చని రైతులకు సూచించారు.

## సెలవు దినాలలో క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎద్దు రాహుల్, వీరపోగు రవి.**



**వైయస్ఆర్ కడప జిల్లా సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** కడప జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు దసరా సెలవులలో ప్రభుత్వ నిబంధనలు విరుద్దంగా క్లాస్ లని నిర్వహిస్తున్న విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఆఫీస్ నందు జిల్లా విద్యాశాఖ అధికారి షంశుద్దీన్ గారికి వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు ఎద్దు రాహుల్, వీరపోగు రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ సందర్భంగా సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు సెలవులు గా ప్రకటించడం జరిగింది. అయినా కూడా కడప జిల్లాలో ఉన్నటువంటి అన్ని పాఠశాలలు, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా క్లాసులు నిర్వహిస్తున్నారు. విషయం తెలిసిన కూడా మండల, జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా ప్రవర్తించడం సరికాదని వారు అన్నారు. ఇప్పటినుంచైనా సెలవు దినాలలో క్లాసులు నిర్వహించకుండా సెలవు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో క్లాసులు నిర్వహించేటువంటి విద్యాసంస్థలను అడ్డుకొని వారిపై చర్యలు తీసుకునేంత వరకు ఉద్యమిస్తామని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రంపల్లి అజయ్ పాల్గొన్నారు.

## సోషియల్ మీడియాలో హద్దుమీరితే తాట తీయడమే

**జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్**



**వైయస్సార్ కడప జిల్లా సెప్టెంబర్ 23 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** సోషల్ మీడియా లో ఉన్న స్వేచ్ఛను కొందరు దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. సంస్కారంగా మాట్లాడకుండా కుటుంబ సభ్యులను కించపరిచేలా అవమానపరిచేలా, మాట్లాడుతున్నారు. సోషల్ మీడియాలో మితిమీరిన తీరు, నమోదైన కేసులపై జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించాం.164 కేసులు నమోదు కాగా 70 మందికి పైగా ఈ కేసుల్లో అరెస్టు చేశాం సోషల్ మీడియాలో మితిమీరి మాట్లాడితే కఠినంగా వ్యవహరిస్తాం.దీనిపై తీవ్రమైనచర్యలుఉంటాయి.పేరు, ఊరు లేకుండా ఏ అకౌంట్ ఉన్నా, ఇష్టాను సారంగా ఇతరులను కించపరిచి,, ఇబ్బంది పెట్టే వాటిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం.ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి, పర్యవేక్షిస్తాం దూషిస్తూ, కించ పరిచేలా ఉండే పోస్టులు పట్టే సోషల్ మీడియా అకౌంట్ల డేటాబేస్ ఉంది దీనిపై మరింత లోతుగా పరిశీలించి చర్యలు తీసుకుంటాం వాట్సప్ గ్రూప్ లో అసభ్య కరంగా సందేశాలు పంపినా, వాటిని షేర్ చేసినా చర్యలు తప్పవు.

## ఆవులకుంట వారి వివాహ వేడుకలో సుగవాసి ప్రసాద్ బాబు



**చిన్నమండేం సెప్టెంబర్ 23 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** చిన్నమండం దేవపట్ల రోడ్ శ్రీ వైష్ణవి కల్యాణ మండపం నందు రాయచోటి నియోజకవర్గం చిన్నమండం మండలం దిగువగొట్టివీడు వాస్తవ్యులు ఆవులకుంట వెంకటరమణ గారి కుమార్తె రెడ్డిరాణి మరియు యశ్వంత్ ల వివాహ వేడుకలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బిజినెస్

## పన్నులు తగ్గడంతో మారుతీ సుజుకి, హ్యూండాయ్ కార్ల కోసం రికార్డు బుకింగ్‌లు




జీఎస్టీ పన్నులు తగ్గడంతో పాటు పండుగ సీజన్, కంపెనీలు ధరలు సవరించడంతో ఈ ఏడాదికి వాహన పరిశ్రమ రికార్డు స్థాయిలో డిమాండ్‌ను చూస్తోంది. ఇప్పటికే మారుతీ సుజుకి, హ్యూండాయ్ మోటార్ ఇండియా ఊహించని స్థాయిలో బుకింగ్‌లు సాధించామని వెల్లడించాయి. దేశీయ అతిపెద్ద ప్యాసింజర్ కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి ఇప్పటికే అత్యధిక ఎంక్వైరీలు, బుకింగ్‌లు అందుకున్నామని తెలిపింది. గత 35 ఏళ్లలో చూడని స్థాయిలో జీఎస్టీ తగ్గింపు నిర్ణయం అమలులోకి రావడంతో సోమవారం మొదటిరోజే 80,000 ఎంక్వైరీలు వచ్చాయని, 25,000 కంటే ఎక్కువ కార్లను డెలివరీ చేశామని వెల్లడించింది. ఇప్పటివరకు 75,000 బుకింగ్‌లు వచ్చాయని, రోజుకు 15 వేల బుకింగ్‌లు జరుగుతున్నాయి. త్వరలో మేము 30,000 డెలివరీలు ఇవ్వగలమని, ఇప్పటివరకు బుకింగ్‌లు సాధారణంగా వచ్చే దానికంటే 50 శాతం ఎక్కువ బుకింగ్‌లు అవుతున్నాయని మారుతీ సుజుకి మార్కెటింగ్, సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ పార్థో బెనర్జీ అన్నారు. హ్యూండాయ్ మోటార్ సైతం నవరాత్రి మొదటి రోజు కావడంతో ఐదేళ్లలోనే అత్యధిక సింగిల్-డే బిల్లింగ్ జరిగినట్టు కంపెనీ హోల్-టైమ్ డైరెక్టర్, సీఓఓ తరుణ్ గార్గ్ పేర్కొన్నారు.

## తగ్గిన ఉత్పత్తులతో 'జీఎస్టీ స్టోర్' ప్రత్యేక సెక్షన్ ప్రారంభించిన అమెజాన్




కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేసిన జీఎస్టీ సంస్కరణలకు సంబంధించి కస్టమర్లకు ప్రయోజనాలను అందించేందుకు ఈ-కామర్స్ సంస్థలు చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగానే అమెజాన్ ఇండియా కూడా తగ్గిన పన్నుల గురించి కస్టమర్లకు తెలిసేలా ప్రత్యేక సెక్షన్‌ను తీసుకొచ్చింది. పన్నులు తగ్గిన ఉత్పత్తులు విడిగా కనిపించేలా 'జీఎస్టీ స్టోర్ ' పేరుతో సెక్షన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, ఇతర విభాగాల్లో తక్కువ ధరలు ఉన్న వాటిని ఈ సెక్షన్‌లో పొందుపరిచింది. మంగళవారం(సెప్టెంబర్ 23) నుంచి గ్రేట్ ఇండియా ఫెస్టివల్ సేల్ ప్రారంభం కానుండటంతో అమెజాన్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రైమ్ సభ్యులకు సెప్టెంబర్ 22 అర్ధరాత్రి నుంచే ముందస్తు యాక్సెస్ లభిస్తుంది. జీఎస్టీ స్టోర్ బ్యాడ్జ్ వల్ల కస్టమర్లు తగ్గిన పన్ను ఆఫర్లను సులభంగా గుర్తించడం, షాపింగ్ చేయడానికి వీలవుతుంది. ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ సమయంలో ఈ బ్యాడ్జ్ ప్రైమ్ డీల్‌ంజీఎస్టీ సేవింగ్స్ అని ఉంటుంది. సేల్ అందరికీ ఉన్న సమయంలో డీల్ విత్ జీఎస్టీ సేవింగ్స్ అని కనిపిస్తుందని అమెజాన్ వెల్లడించింది.

# 375 వస్తువుల ధరలు తగ్గుతాయ్

గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (జీఎస్టీ) సంస్కరణలు సెప్టెంబర్ 22, 2025 నుంచే అమలులోకి వస్తున్నాయి. ఈనెల మొదటి వారంలో వస్తు సేవల పన్ను మండలి కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. 5, 18 శాతం పన్ను శ్లాబులను కొనసాగిస్తూ 12, 28 శ్లాబులను తొలగించింది. దీంతో సెప్టెంబర్ 22 నుంచి 5, 18 శాతం పన్ను శ్లాబులే అమలు అవుతాయి. దీంతో ఏకంగా 375 రకాల వస్తువుల ధరలు తగ్గనున్నాయి. ఈ జాబితాలో డైరీ ప్రొడక్ట్స్, కార్లు, ఔషధాలు, వంట సామగ్రి నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు చాలా కేటగిరీల వస్తువులు ఉన్నాయి. ఏ వస్తువుల ధరలు తగ్గుతున్నాయి? ముఖ్యమైన వాటి జాబితా ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఆహార పదార్థాల జాబితాలో పాలతో ఉన్న పానియాలు, ఘనీభవించిన పాలు, బిస్కెట్లు, కార్న్ ఫ్లేక్స్, సీరల్స్, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్, డ్రై ఫ్రూట్స్, ఫ్రూట్ పల్ప్, ఫ్రూట్ జూస్, నెయ్యి, ఐస్ క్రీమ్, జామ్, ఫ్రూట్ జెలీస్, కెచప్, ఉప్పు, పనీర్, పాస్ట్రీ, మాంసం, ప్యాకేజ్డ్ కొబ్బరి నీళ్లు ఉన్నాయి. షేవ్ లోషన్, ఫేస్ క్రీమ్, ఫేస్ పౌడర్, హెయిర్ ఆయిల్, షాంపూ, షేవింగ్ క్రీమ్, టాల్కమ్ పౌడర్, టూత్ బ్రస్, టాయిలెట్ సబ్బులు వంటివి ఉన్నాయి. ఎయిర్ కండీషనర్లు, డిష్ వాషర్స్, టీవీలు, వాషింగ్ మెషన్స్ ఉన్నాయి. డయాగ్నస్టిక్ కిట్లు, గ్లూకో మీటర్లు వంటి మెడికల్ డివైజులపై జీఎస్టీ 5 శాతానికి తగ్గుతుంది. దీంతో వాటి ధరలు తగ్గుతాయి. వాటిపై ఎంఆర్‌పీ ధరలను తగ్గించాలని కేంద్రం ఫార్మసీలను ఆదేశించింది. బార్బర్స్, ఫిట్‌నెస్ సెంటర్స్, హెల్త్ క్లబ్స్, సెలూన్స్, యోగా కేంద్రాల వంటి



వాటిపై జీఎస్టీ తగ్గుతుంది. వాటి ధరలు దిగివస్తాయి. ఇంటి కొనుగోలుదారులు లేదా నిర్మాణదారులకు జీఎస్టీ ద్వారా భారీగా ప్రయోజనం కలగనుంది. సిమెంట్ ధరలపై జీఎస్టీ 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గుతుంది. దీంతో నిర్మాణ ఖర్చు భారీగా తగ్గనుంది. కార్లు, ఇతర వాహనాలపై జీఎస్టీ భారీగా తగ్గుతుంది. ఇంతకు ముందు పన్నులు సెస్ తో కలిపి 35 శాతం నుంచి 50 శాతం వరకు ఉండేవి. ఇప్పుడు ఫ్లాట్ 40 శాతం గా మార్చారు. సెస్ ఎత్తివేశారు. దీంతో గరిష్ఠ పన్ను ఇదే. అలాగే చిన్న కార్లపై జీఎస్టీని 18 శాతానికి తగ్గించారు. ఇప్పటికే మారుతీ, టాటా వంటి కంపెనీలు ధరల తగ్గింపు ప్రకటనలు చేశాయి. వీటితో పాటు ప్రముఖ కన్స్యూమర్ బ్రాండ్లు అమూల్, హెచ్‌యూఎల్, లోరియల్, హిమాలయా వంటివి తమ ఉత్పత్తులపై ధరలు తగ్గిస్తున్నట్లు ప్రకటనలు చేశాయి.

# సేవింగ్స్ ఖాతా ఉంటే చాలు.. రోజుకు రూ.1,50,000.. 6.5 శాతం వడ్డీ

ఎస్‌బీఐ, హెచ్‌డీఎఫ్‌సీ సహా దాదాపు అన్ని బ్యాంకుల్లో పొదుపు ఖాతాలపై వడ్డీ రేటు 3 శాతం లోపే ఉంటుంది. కొన్ని బ్యాంకులు మాత్రమే అధిక డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఇస్తాయి. అయితే, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ అనుబంధ సంస్థ జియో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ బంపర్ ఆఫర్ ఇచ్చింది. సేవింగ్స్ ప్రో అకౌంట్ లాంచ్ చేసినట్లు ప్రకటించింది. ఈ బ్యాంకు ఖాతాలో ఉండే అదనపు డబ్బులపై ఎక్స్‌ట్రా రిటర్న్ ఆఫర్ చేస్తున్నట్లు తెలిపింది. సేవింగ్స్ ప్రో అనేది ఆటో స్వీప్ అకౌంట్. అకౌంట్లో ఉండే అదనపు ఫండ్స్‌ని ఓవర్‌నైట్ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసి గరిష్ఠ వడ్డీ ఆదాయం అందిస్తామని తెలిపింది.జియో పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ సేవింగ్స్ ప్రో అకౌంట్ ద్వారా ఆటోమేటిక్‌గా అదనపు డబ్బులను ఓవర్ నైట్ మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసి 6.50 శాతం వరకు రిటర్న్ అందించే ప్రయత్నం చేస్తుంది. గ్రోత్ ప్లాన్స్‌లోని 2 ఏళ్ల వార్షిక లాభాల ఆధారంగా ఈ రిటర్న్ ఉంటాయని తెలిపింది. సేవింగ్స్ ప్రో అనేది ఒక ఆటో స్వీప్ సేవింగ్స్ అకౌంట్. ఈ ఖాతా తీసుకున్నవారు థ్రెషోల్డ్ అమౌంట్ ఎంపిక చేసుకోవాలి. కనీసం రూ.5000గా ఎంచుకోవాల్సి ఉంటుంది. అంటే ఈ రూ.5 వేలకు మించి అమౌంట్ ఖాతాలో ఉన్నప్పుడు ఆ డబ్బులను తక్కువ రిస్క్ ఉండే ఓవర్‌నైట్ మ్యూచువల్ ఫండ్స్‌లో ఆటమేటిక్‌గా ఇన్వెస్ట్ చేస్తారు. ఈ సౌకర్యం ద్వారా రోజుకు గరిష్ఠంగా రూ.1,50,000 వరకు పెట్టుబడి పెట్టే అవకాశం కల్పిస్తున్నట్లు జియో పేమెంట్స్ బ్యాంక్ తెలిపింది. సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా సెబీ నిబంధనల ప్రకారం రిడంప్షన్ ఆప్షన్స్ ఉంటాయి. కస్టమర్లు తక్షణే 90 శాతం వరకు ఫండ్స్ తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. గరిష్ఠంగా రూ.50 వేల వరకు తీసుకోవచ్చు.



అంతకు మించితే 1 టూ 2 వర్కింగ్ డేస్‌లో ప్రాసెసింగ్ అవుతుంది. ఈ స్కీమ్‌లో ఎలాంటి హిడెన్ ఛార్జీలు, ఎంట్రీ, ఎగ్జిట్ లోడ్స్, లాకిన్ పీరియడ్స్ ఉండవు.

# బంగ్లాదేశ్‌పై భారత్ ఫైనల్ బెర్త్ లాక్ చేసుకోవడానికి సిద్ధం

ఆసియా కప్ 2025లో భారత్ జట్టు అద్భుతమైన ఫామ్‌లో ముందుకు సాగుతోంది. సూపర్-4 దశలో పాకిస్థాన్‌పై సాధించిన ఆరు వికెట్ల తేడాతో విజయం భారత్‌కు భారీ ఆత్మవిశ్వాసాన్ని కలిగించింది.అభిషేక్ శర్మ (74 బంతుల్లో 39 రన్స్) మరియు శుభ్మాన్ గిల్‌ల మొదటి వికెట్‌కు 105 రన్స్ పార్టనర్‌షిప్, తిలక్ వర్మా (30లి ఆఫ్ 19) ఫినిషింగ్ టచ్‌లు ఈ విజయానికి కీలకం. పాకిస్థాన్ 171/5కి పరిమితమైంది, భారత్ 18.5 ఓవర్లలో లక్ష్యాన్ని సులభంగా చేరుకుంది. ఈ విజయంతో భారత్ సూపర్-4 పాయింట్స్ టేబుల్‌లో టాప్ స్థానంలో ఉంది, ఫైనల్ బెర్త్ కోసం ఒక అడుగు ముందుంది. రేపు (సెప్టెంబర్ 24) బంగ్లాదేశ్‌తో జరిగే కీలక మ్యాచ్ భారత్‌కు ఫైనల్ టికెట్ ఖాయం చేసుకునే అవకాశాన్ని అందిస్తుంది. బంగ్లాదేశ్ గ్రూప్ స్టేజ్‌లో శ్రీలంకకు ఓడిపోయి, ఇతర మ్యాచ్‌లలో కష్టపడినా, సూపర్-4లో బలమైన ప్రదర్శన చేస్తున్నారు. అయితే, భారత్ పోలీషింగ్ బ్యాటింగ్ మరియు బౌలింగ్ లైనప్‌తో ఈ మ్యాచ్‌ను డామినేట్ చేయగలదు. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరిగే ఈ టీ20 మ్యాచ్‌లో, టాస్ మరియు పిచ్ కండిషన్స్ కీలకం. భారత్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ మ్యాచ్‌ను విన్‌ర్ చేసుకుంటే, ఫైనల్ బెర్త్ దాదాపు ఖాయం అవుతుంది. ఈ మ్యాచ్‌లో భారత్ తుది జట్టులో కొన్ని మార్పులు జరిగే




అవకాశం ఉంది. గత మ్యాచ్‌లలో బుమ్రా ఫామ్‌లో లేకపోవడం, సంజు సమ్సన్ స్కోరింగ్‌లో ఇబ్బంది పడటంతో వారిని బెంచ్‌కు పంపి, అర్ష్‌దీప్ సింగ్ మరియు జితేష్ శర్మాను బ్రింగ్ చేయవచ్చు. బంగ్లాదేశ్ బలహీనమైన బౌలింగ్ లైనప్‌కు వ్యతిరేకంగా, భారత్ బ్యాటింగ్ ఆర్డర్‌ను మరింత బలోపేతం చేయాలి. ఈ మార్పులు భారత్‌కు మరింత ఫ్రెష్‌నెస్ మరియు బ్యాలెన్స్‌ను తీసుకొస్తాయి, ముఖ్యంగా మిడిల్ ఓవర్‌లలో బౌలర్లు కొంత లీకేజీ చూపిన నేపథ్యంలో.

## మ్యాచ్‌కు ముందే పాకిస్థాన్ ఎదురుదెబ్బ!


ఆసియా కప్ 2025 టోర్నమెంట్లో భాగంగా ఇవాళ మరో సూపర్ ఫైట్ జరగనుంది. సూపర్ ఫోర్ లో భాగంగా అబుదాబీలోని అంతర్జాతీయ స్టేడియం వేదికగా శ్రీలంక వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఇవాళ ఉంది.భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ రాత్రి 8 గంటల సమయంలో ఎప్పటిలాగే ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ రెండు జట్లకు చాలా కీలకము. ఎందుకంటే సూపర్ ఫోర్ లో భాగంగా ఇప్పటికే చెరో మ్యాచ్ ఆడాయి ఈ రెండు జట్లు. ఇందులో పాకిస్తాన్....టీమిండియా చేతిలో ఓడిపోగా... బంగ్లాదేశ్ చేతిలో శ్రీలంక ఓడిపోయింది. అంటే ఈ రెండు జట్లు ఇవాల్టి మ్యాచ్ కచ్చితంగా గెలవాలి. గెలిచిన జట్టుకే ఫైనల్ అవకాశాలు ఉంటాయి. ఇవాళ ఏ జట్టు ఓడిపోయినా ఇంటికి వెళ్లడం గ్యారంటీ. ఇలాంటి నేపథ్యంలో పాకిస్తాన్ కు ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. ఇవాల్టి మ్యాచ్ కు మరోసారిగా ఆండీనే రంగంలో దించబోతున్నారని తెలుస్తోంది. పాకిస్తాన్ ఆడే ప్రతి మ్యాచ్



కు అతడే రిఫరీగా ఉంటారట. ఇండియా షేక్ హ్యాండ్ ఇవ్వనందుకుగాను...ఆండీ పైన పాకిస్తాన్ ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే.

# స్పోర్ట్స్

## వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు భారత్‌కు షాక్..



ఆసియా కప్ 2025 టోర్నీ ముగిసిన రోజుల వ్యవధిలోని టీమిండియా.. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఇందుకోసం మంగళవారం లేదా బుధవారం భారత జట్టును ఎంపిక చేయనున్నారు.ఈ విషయాన్ని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. అయితే అండర్సన్, సచిన్ టెస్ట్ సిరీస్‌లో గాయపడ్డ టీమిండియా వికెట్ కీపర్ రిషభ్ పంత్ .. ఈ సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలు కనిపించడం లేదు.వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ అక్టోబర్ 2 నుంచే ప్రారంభం కానుంది. అంటే ఇంకా పది రోజుల సమయం ఉంది. కానీ పాదానికి తీవ్ర గాయం కావడంతో ఆసియాకప్‌కు దూరమైన పంత్.. వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు సైతం దూరం కానున్నాడని వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే ధ్రువ్ జురెల్ వికెట్ కీపర్‌గా ఎంపికకానున్నాడు. అతడికి బ్యాకప్ వికెట్ కీపర్‌గా నారయణ్ జగదీషన్ జట్టులోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక ఇంగ్లాండ్ పర్యటనలో టీమిండియా వైస్ కెప్టెన్‌గా పంత్ వ్యవహరించాడు. అతడు లేకపోవడంతో గిల్‌కు డిప్యూటీగా కేఎల్ రాహుల్ నియమితుడయ్యే అవకాశం ఉంది. ఇక ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో నిరాశపరిచిన కరుణ్ నాయర్‌కు చోటు దక్కకపోవచ్చు. ఆసియా కప్ 2025 టోర్నీకి దూరంగా ఉన్న మిడిల్ ఆర్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ప్రస్తుతం భారత్-ఏ కెప్టెన్‌గా ఆస్ట్రేలియా-ఏతో అనధికారిక టెస్ట్ సిరీస్ ఆడుతున్నాడు. అతడు టెస్ట్ టీమ్‌లోకి రానున్నాడు. దేవ్‌దత్ పడిక్కల్, సర్ఫరాజ్ ఖాన్ సైతం రేసులో ఉన్నారు. గాయం నుంచి కోలుకున్న నితీశ్ కుమార్ రెడ్డి ప్రస్తుతం ముమ్మర సాధన చేస్తున్నాడు. అతడు సైతం వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికకానున్నాడు.




# ఆయన నాలో ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని నింపుతున్నారు

యంగ్ హీరోయిన్ రుక్మిణి వసంత్ 'సప్త సాగరాలు దాటి' చిత్రంతో వచ్చి ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కాంతార చాప్టర్:1'. రిషబ్ శెట్టి స్వయం దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రాన్ని హోంబలే ఫిల్మ్స్ భారీ డ్జెట్‌తో నిర్మిస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో అక్టోబర్ 2న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ క్రమంలో.. ప్రమోషన్స్ జోరు పెంచిన చిత్రబృందం వరుస అప్డేట్స్ విడుదల చేస్తున్నారు.తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ లాంచ్ చేయగా.. ఈ ఈవెంట్‌లో పాల్గొన్న రుక్మిణి ఆసక్తికర కామెంట్స్ చేసింది. "నా ఈ సినిమాలో అవకాశం ఇచ్చినందుకు మూవీ టీమ్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రిషబ్ శెట్టి మొదటి నుంచి నన్ను ప్రోత్సహిస్తున్నారు. ఆ ప్రోత్సాహంతోనే నేను ఇప్పుడు ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలోనే ఇలాంటి గొప్ప పాన్ ఇండియా మూవీలో అవకాశం అందుకున్నాను. నిజంగా ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. చాన్స్ ఇచ్చిన రిషబ్ శెట్టికి కృతజ్ఞతలు తెలియజేయడానికి నా దగ్గర పదాలు లేవు. ఆయన ఎప్పటికప్పుడు నాలో కొత్తదనాన్ని నింపుతూ.. నన్ను ప్రోత్సహిస్తూ ఇప్పుడు మీ ముందు యువరాణిలా నిల్చోబెడుతున్నారు. దీనికి ఆయనకు నేను రుణపడి ఉంటా. షూటింగ్ సమయంలో రిషబ్ శెట్టి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను. నా జీవితాన్ని పూర్తిగా మార్చేసిన 'కాంతార' నాకు మరో జీవితాన్ని ప్రసాదిస్తుందని భావిస్తున్నా" అని చెప్పుకొచ్చింది.



# అర్జున్ దాస్ దశ తిరుగుతోంది


వయసు చిన్నదే అయినా విలనీ పండించడంలో తనదైన ముద్ర వేస్తున్న అర్జున్ దాస్ చేసింది తక్కువ సినిమాలే. అయినా సరే ప్రేక్షకుల్లో తగినంత గుర్తింపు ఉంది. ముఖ్యంగా అతని బేస్ వాయిస్ కున్న ఫాలోయింగ్ అంతా ఇంతా కాదు. కల్కి 2898 ఏడి కోసం ప్రత్యేకంగా వాయిస్ ఓవర్ చెప్పించారంటే తన రీచ్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఓజి టీజర్ లో అలాంటోడు మళ్ళీ తిరిగి వస్తున్నాడంటే డైలాగు మారుమ్రోగిపోవడానికి కారణం కూడా ప్రత్యేకంగా అనిపించే గొంతే. ఇమ్రాన్ హష్మీతో పాటు విలన్ గా అర్జున్ దాస్ కూడా ఓజిలో ప్రతినాయకుడిగా నటిస్తున్నాడు. ఇది పెద్ద బ్రేక్ అవుతుందనే నమ్మకంతో ఉన్నాడు.అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీలో విలన్ గా డ్యూయల్ రోల్ చేసి మెప్పించిన అర్జున్ దాస్ కు ఇప్పుడు బాలీవుడ్ అవకాశాలు తలుపు తడుతున్నాయి. రణ్వీర్ సింగ్ హీరోగా ఫర్హాన్ అక్తర్ దర్శకత్వంలో రూపొందబోయే డాన్ 3లో విలన్ గా అర్జున్ దాస్ నే సంప్రదించారని ముంబై టాక్. లుక్ టెస్ట్, శాంపిల్ షూట్ చేసి సరిపోతాడనుకుంటే వెంటనే అడ్వాన్స్ ఇచ్చేందుకు రెడీగా ఉన్నారట. అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్ లాంటి లెజెండరీ హీరోలు చేసిన పాత్ర కావడంతో రణ్వీర్ సింగ్ డాన్ 3 కోసం చాలా ప్రిపేర్ అవుతున్నాడు. ఇంకా ప్రారంభం కానప్పటికీ స్క్రిప్ట్ స్టేజిలోనే ఒకటికి పదిసార్లు వడబోత చేస్తున్నారు. నిజంగా అర్జున్ దాస్ కనక డాన్ 3కి ఎంపికైతే బాలీవుడ్ లో మెల్లగా జెండా పాతేయొచ్చు. అసలే అక్కడ విలన్ల కొరత తీవ్రంగా ఉంది. అందులోనూ డాన్ ఫ్రాంచైజ్ అంటే క్రేజ్ ఖచ్చితంగా ఉంటుంది. మరి అర్జున్ దాస్ కి ఆ అదృష్టం రాసిపెట్టి ఉందో లేదో చూడాలి. తెలుగులో ఆక్సీజన్ తో ఎంట్రీ ఇచ్చిన ఇతను మళ్ళీ బుట్టబొమ్మలోనే కనిపించాడు. రెండూ పెద్దగా ఆడలేదు. తమిళ డబ్బింగులు మాస్టర్, విక్రమ్, ఖైదీ ఎక్కువ పేరు తీసుకొచ్చాయి. ఇప్పుడు ఓజి రూపంలో కనక బ్లాక్ బస్టర్ అందుకుంటే ఇక్కడా బిజీ అయిపోవచ్చు. ఆల్రెడీ పలువురు నిర్మాతలు కలిశారట కానీ ఓజి రిజల్ట్ వచ్చాకే చెబుతానని అన్నాడట.



# ఇక అందరూ సైడ్ అవ్వాల్సిందే !


ఇండస్ట్రీ లోకి చాలామంది హీరోయిన్లు వస్తున్నారు. ఇందులో కొంతమంది సక్సెస్ అవుతుంటే... మరికొంతమంది సక్సెస్ అయ్యేందుకు చాలా కష్టపడుతున్నారు.ఇక మరికొంతమంది హీరోయిన్లు... అతి తక్కువ కాలంలోనే పెద్ద సినిమాల్లో ఛాన్సులు కొట్టేస్తున్నారు. అయితే ఇలాంటి కేటగిరీలోకి హీరోయిన్ రుక్మిణి వసంత్ కూడా వస్తారు. కర్ణాటక కు చెందిన రుక్మిణి వసంత్ 2019 నుంచి ఇండస్ట్రీలో రాణిస్తున్నారు. కన్నడ, తమిళ్, తెలుగు లో ఇప్పటికే సినిమాలు చేశారు ఈ అందాల తార. తెలుగులో అప్పుడో ఇప్పుడు ఎప్పుడో అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యారు. జూనియర్ ఎన్టీఆర్ చేస్తున్న డ్రాగన్ సినిమాలో కూడా ఆమెకు ఛాన్స్ దక్కింది. అయితే... ఈ రుక్మిణికి కాంతార చాప్టర్ 1 లో కూడా ఛాన్స్ దక్కింది. ఈ సినిమా దసరా కానుగా రిలీజ్ కానుంది. ఇలాంటి నేపథ్యంలో కాంతార చాప్టర్ 1 మూవీ ట్రైలర్ రిలీజ్ అయింది. ఇందులో హీరో రిషబ్ శెట్టితో రొమాన్స్ కూడా చేసిన విజువల్స్ వైరల్ గా మారాయి. ముఖ్యంగా ఆమె గ్లామరస్ ఫోటోలు కూడా ట్రెండింగ్ లోకి వచ్చాయి. ఇక ఈ ఫోటోలు చూసిన సినీ ప్రియులు స్పందిస్తున్నారు. రుక్మిణి వసంత్ కూడా రష్మిక, సాయి పల్లవి లాగే మరో 10 ఏళ్లు ఇండస్ట్రీని షేక్ చేయడం గ్యారెంటీ అంటున్నారు. డ్రాగన్ సినిమా రిలీజ్ అయితే తెలుగులో నెంబర్ 1 హీరోయిన్ అయ్యే ఛాన్స్ ఉన్నట్లు చెబుతున్నారు.

# ఆశ, అంధకారానికి మధ్య జరిగే యుద్ధం



దర్శకుడు ప్రశాంత్ వర్మ, మరో సూపర్ హీరో సినిమా 'అధీర' కోసం ఆర్.కె.డి స్టూడియోస్‌తో కలిసి పని చేయ బోతున్నారు. ఈ సినిమాతో కళ్యాణ్ దాసరి హీరోగా పరిచయం అవుతుండగా, కీలక పాత్రలో ఎస్.జే.సూర్య కనిపించనున్నారు. రివాజ్ రమేష్ దుగ్గల్ నేతృత్వంలోని ఆర్కేడీ స్టూడియోస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఈ చిత్రం భారతీయ ఇతిహాసాల స్ఫూర్తితో, గ్రేట్ విజువల్స్‌తో తెరకెక్కుతోంది. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఎస్.జే.సూర్య ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. క్రూరమైన రాక్షసుడిలా ఉన్న సూర్య ముందే కళ్యాణ్ దాసరి మోకాళ్లపై కూర్చుని ధైర్యంతో పైకి చూస్తూ మోడరన్ వార్ అవతార్‌లో ట్రూ సూపర్ హీరోలా ఈ పోస్టర్‌లో కనిపించారు. ఇది ఆశ, అంధకారం మధ్య జరిగే యుద్ధం. ధర్మాన్ని రక్షించడానికి కళ్యాణ్ దాసరి తన సూపర్ పవర్స్‌ని ఉపయోగిస్తారు. అద్భుతమైన యాక్షన్, స్టంట్స్, గ్రేట్ విజువల్స్, హై వోల్టేజ్ డ్రామాతో ఈ సినిమా థియేటర్స్‌లో థండర్‌క్లాప్ ఎక్స్‌పీరియెన్స్ అందించనుంది అని మేకర్స్ తెలిపారు.

# దయచేసి ఆ వార్తలు నమ్మకండి..



బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ తెలుగు, హిందీ భాషల్లో వరుస సినిమాలతో ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఈక్రమంలో ఆయన ఓ సినిమాలో వాల్మీకి మహర్షి పాత్రలో నటిస్తున్నట్లు ఏఐతో క్రియేట్ చేసిన పలు వీడియోలు వస్తున్నాయి. ఇక అది చూసిన అక్షయ్ కుమార్ ఫుల్ ఫైర్ అయ్యాడు. ట్విట్టర్ ద్వారా ఈ విషయంపై క్లారిటీ ఇస్తూ కీలక నోట్ రిలీజ్ చేశారు. "గత కొద్ది కాలంగా కొన్ని తప్పుడు వార్తలు ప్రచారం అవుతున్నాయి. దీనిపై నేను క్లారిటీ ఇవ్వదలుచుకున్నాను. నేను మహర్షి వాల్మీకి పాత్రలో నటిస్తున్నట్లు.. ట్రైలర్ కూడా విడుదలైనట్లు కొన్ని వీడియోలను చూశాను. అవి ఎఐని ఉపయోగించి సృష్టించబడ్డాయని నేను స్పష్టం చేయాలనుకుంటున్నాను. అవన్నీ ఫేక్ దయచేసి మీరు నమ్మకండి. దారుణమైన విషయం ఏమిటంటే.. కొన్ని వార్తా ఛానెల్‌లు ఇవి నిజమైనవా లేదా మార్ఫింగ్ చేయబడినవా అని కూడా ధృవీకరించకుండా వార్తలు రాశారు. నేటి కాలంలో, మోసపూరిత ఎఐ ద్వారా తప్పుదారి పట్టించే కంటెంట్ చాలా వేగంగా ఉత్పత్తి అవుతుంది. నిజమైన వాటికంటే అవే ఎక్కువ వేగంగా వైరల్ అవుతున్నాయి. దీనిని గమనించాలని అభ్యర్థిస్తున్నాను. ఏదైనా సమాచారాన్ని షేర్ చేసే ముందు దాన్ని పరిశీలించాలని కోరుతున్నా. వాస్తవాన్ని మాత్రమే ప్రజలకు అందించాలని మీడియా సంస్థలకు విజ్ఞప్తి చేస్తున్నాను" అని రాసుకొచ్చారు. కానీ ఆ సినిమా పేరును మాత్రం రివీల్ చేయలేదు. దీంతో ఈ పోస్ట్ చూసిన వారంతా 'రామాయణ' గురించే అని చర్చించుకుంటున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com